News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :335 | ఖమ్మం | శనివారం జనవరి 18, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

యువత నైపుణ్య శిక్షణకు సింగపూర్ సహకారం

- సంసిద్ధత వ్యక్తం చేసిన అక్కడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ఎడ్యుకేషన్
- సీఎం రేవంత్‌రెడ్డి బృందం పర్యటనలో తొలిరోజే కుదిరిన ఎంవోయూ

- స్కిల్ యూనివర్సిటీలో భాగస్వామ్యం అయ్యేందుకు సింగపూర్ అంగీకారం
- భాగస్వామ్యం కోసం ముందుకొచ్చిన సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్
- సీఎం సమక్షంలో ఒప్పందంపై సంతకాలు

సింగపూర్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఈ)తో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకొంది. విద్యార్థులు, యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి ఉద్యోగ సంసిద్ధులుగా తీర్చిదిద్దేందుకు ఈ ఒప్పందం దోహదపడనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం శుక్రవారం నుంచి సింగపూర్ పర్యటన చేపట్టగా, మొదటి రోజునే ఈ ఎంవోయూ కుదిరింది. సీఎం రేవంత్, ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్‌ల

వివరాలు 2లో..

6 కాదు.. అర గ్యారంటీనే అమలు

తెలంగాణను పట్టించుకోని వ్యక్తి.. దిల్లీని ఉద్ధరిస్తారా?

షాబాద్ రైతు ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ధ్వజం

రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్

బ్రిజేష్ ఆదేశాలు.. ముమ్మాటికి కేసీఆర్ ప్రభుత్వ విజయమే

కృష్ణా జలాల వివాదంపై బ్రిజేష్ ట్రిబ్యునల్ తీసుకున్న నిర్ణయంపై మాజీ మంత్రి హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల కేటాయింపు విషయంలో 1956 అంత రాష్ట్ర జలవివాదాల చట్టం సెక్షన్ 3 ప్రకారం వాదనలు వింటామని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మధ్యంతర ఆదేశాలి వ్వడం ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వ విజయమేన న్నారు. పదేళ్ల పాటు నిర్విరామంగా

వివరాలు 2లో..

ఇమ్రాన్ ఖాన్ కు 14 ఏళ్ల జైలు శిక్ష

- అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్, ఆయన భార్య బుష్రాకు శిక్ష
- బుష్రాకు ఏడేళ్ల జైలు శిక్ష
- ఇమ్రాన్ పై ఇప్పటి వరకు 200కు పైగా కేసులు

వివరాలు 2లో..

పేదలకు రేషన్ పండగ

- 6.68 లక్షల కుటుంబాలతో ప్రాథమిక జాబితా
- సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా తయారీ
- వివరాలను జిల్లాలకు పంపిన పౌరసరఫరాల శాఖ

వివరాలు 2లో..

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కో ఆడబిడ్డకు రూ.30 వేలు బాకీపడింది: కేటీఆర్

- రాష్ట్రంలోని 1.67 కోట్ల మంది ఆడబిడ్డలకు ప్రభుత్వం బాకీపడిందన్న కేటీఆర్
- 100 రోజుల్లో అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని విమర్శ
- కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని మండిపాటు

వివరాలు 2లో..

ర్యాపిడో, ఓలా, ఊబర్ ద్వారా డ్రగ్స్ సప్లై

- గ్యాస్ సిలిండర్ వాల్వ్ లలో ప్యాకింగ్
- ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్టు
- 190 గ్రాముల హెరాయిన్, బైక్‌స్వాధీనం
- రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడి

గ్యాస్ వ్యాపారం ముసుగులో ర్యాపిడో, ఓలా, ఊబర్ ద్వారా హెరాయిన్ డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నేరేడ్మెట్ పీఎస్‌పరిధిలో ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అదుపులోకి తీసుకుని190 గ్రాముల హెరాయిన్, బైక్, మొబైల్స్ సహా ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ. 23 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. రాచకొండ కమిషనరేట్‌లో సీపీ సుధీర్ బాబు వివరాలు వెల్లడించారు. రాజస్థాన్ కు చెందిన మహేష్, మహిపాల్ నేరేడ్మెట్ పరిధిలో స్థిరపడ్డారు. హైదరాబాద్ లో అధిక ధరలకు హెరాయిన్ విక్రయిస్తున్నారు. కస్టమర్లకు డ్రగ్స్ చేరవేయడంలో డిఫరెంట్ మెథడ్స్ వాడుతున్నారు.– నిందితులు గ్యాస్ సిలిండర్ రిపేర్లు చేసే వారిగా పనిచేస్తున్నారు. – అనుమానం రాకుండా– గ్యాస్ సిలిండర్ వాల్వ్ లలో ప్యాక్ చేసి అమ్ముతున్నారు. –ఓలా, ఊబర్, ర్యాపిడో సహా ఇతర మార్గాల ద్వారా వీటిని కస్టమర్లకు చేరవేస్తున్నారు. 200 గ్రాముల హెరాయిన్ లక్ష రూపాయలకు కొనుగోలు చేసి... దానిని దాదాపు రూ. 23 నుంచి 25 లక్షల వరకు విక్రయిస్తున్నారు. రాజస్థాన్‌కు చెందిన శంషుద్దీన్ అనే డ్రగ్ పెడ్లర్ నుంచి నిందితులు డ్రగ్స్ కొంటున్నారు' అని సీపీ తెలిపారు.

వివరాలు 2లో..

ఈ నెల 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

- ఈసారి రెండు విడతలుగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు
- జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్
- మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు

వివరాలు 2లో..

సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ పై విచారణకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

- గత ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్ గా వ్యవహరించిన సునీల్ కుమార్
- సునీల్ కుమార్ పై అనేక ఆరోపణలు
- ఇద్దరు అధికారులతో విచారణ అథారిటీ ఏర్పాటు చేసిన కూటమి సర్కారు

వివరాలు 2లో..

క్రెడిట్ మొత్తం ప్రధాని మోదీకి దక్కుతుంది

- వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు రూ. 11,440 కోట్ల స్పెషల్ ప్యాకేజ్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం
- మోదీ, నిర్మల, కుమారస్వామిలకు ధన్యవాదాలు తెలిపిన లోకేశ్
- ఎన్నికల హామీని చంద్రబాబు నిలుపుకున్నారని వ్యాఖ్య

వివరాలు 2లో..

పలువురు మంత్రులు, ఎంపీలపై సీఎం చంద్రబాబు ఫైర్!

- పార్టీ సమావేశానికి ఎంపీలు రాకపోవడంపై చంద్రబాబు ఆగ్రహం
- ఎంపీలు ఎందుకు రాలేదని లావు శ్రీకృష్ణదేవరాయలను ప్రశ్నించిన వైనం
- పార్టీ సమావేశం కంటే ఇతర పనులే ఎక్కువయ్యాయా అంటూ అసంతృప్తి

వివరాలు 2లో..

విధి నిర్వహణ విషయంలో సీ ఎం చంద్రబాబు ఎంత కచ్చితం గా ఉంటారో తెలిసిందే. తాజా గా, అలసత్వం ప్రదర్శించిన పలువురు మంత్రులు, ఎంపీలపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు కావాల్సింది ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు... నాకు కావాల్సింది

ఏపీ పట్ల మోదీ నిబద్ధతకు రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు

- విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం భారీ ప్యాకేజి
- హర్షం వ్యక్తం చేసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఉక్కు పరిశ్రమ తెలుగువారికి గర్వకారణంలా నిలుస్తుందని ధీమా

వివరాలు 2లో..

6 కాదు.. అర గ్యారంటీనే అమలు

ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అర గ్యారంటీ మాత్రమే అమలు చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రైతుల కోసం ఎన్ని పోరాటాలైనా చేస్తామని, ప్రభుత్వం తమపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, జైలుకు వెళ్లేందుకైనా సిద్ధమని ప్రకటించారు. రైతాంగ సమస్యలపై రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణను పట్టించుకోని వ్యక్తి.. దిల్లీని ఉద్ధరిస్తారా అని ప్రశ్నించారు. దిల్లీలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేశానంటూ సీఎం అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు సభలో కుమ్మరిగూడకు చెందిన మహిళ చెన్నమ్మ తనకు రూ.54 వేల వ్యవసాయ రుణం ఉంటే అది మాఫీ కాలేదని, తనకు గ్యాస్‌బండపై రాయితీ రూ.500 రావడం లేదని తెలిపిన విషయాన్ని కేటీఆర్ ఉటంకిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వ మాటలన్నీ గ్యాస్ అని అన్నారు. ఎవరైనా మాటిచ్చి తీర్చకుంటే వారిపై 420 కేసు పెడతామని, అలాగే ఇన్ని మోసాలు చేసిన కాంగ్రెస్‌పై ప్రజలు ఎన్ని చీటింగ్ కేసులు పెట్టాలని ప్రశ్నించారు.

కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు... కాంగ్రెస్ వచ్చాక ఓట్లప్పుడు..

'కేసీఆర్ ఎకరానికి రూ.పది వేలు రైతుబంధు ఇస్తున్నారు కదా.. మేం రూ.15 వేలు ఇస్తామని రేవంత్ ఎన్నికలకు ముందు అన్నారు. 13 నెలలు గడిచినా ఇప్పటి వరకు ఏమైనా ఇచ్చారా? కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు డబ్బులు నాట్లప్పుడు పడేవి. కాంగ్రెస్ వచ్చాక ఓట్లప్పుడు పడుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ నాయకుల్ని ఇచ్చిన హామీలేమయ్యాయని నిలదీయాలి" అని కేటీఆర్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రైతు భరోసా ఎకరానికి రూ.15 వేల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది ఆరంభం మాత్రమేనని, ఇలాంటి ధర్నాలు మరెన్నో చేస్తామని, ఈ నెల 21న నల్గొండలో నిర్వహిస్తామని ప్రకటించారు.

ఆ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు

భారాస నుంచి గెలిచిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారని, ఏం అభివృద్ధి చేశారో ఆయన చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం తథ్యమని అన్నారు. ధర్నాకు ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 'రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన దోపిడీ ముఠా రాష్ట్రంలో తిరుగుతూ వసూళ్లకు పాల్పడుతోంది' అని ఆయన ఆరోపించారు. రైతు ధర్నాలో మాజీ మంత్రులు సబితారెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నరేందర్‌రెడ్డి, ఆనంద్, మహేష్‌రెడ్డి, అంజయ్యయాదవ్, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత నైపుణ్య శిక్షణకు సింగపూర్ సహకారం

- మొదటి పేజీ తరువాయి

సమక్షంలో స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఐటీఈ క్యాంపస్‌ను తెలంగాణ ప్రతినిధి బృందం సందర్శించింది. అక్కడ నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించింది. శిక్షణ అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడింది. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాద్‌లోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సహకరించాలని రేవంత్ కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించి శిక్షణలో సహకారం అందించాలని కోరారు. ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. స్కిల్స్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది.

ఐటీఈ ఏం చేస్తోందంటే...

సింగపూర్ ఐటీఈ... టెన్త్ విద్యార్థుల స్థాయి నుంచి, చదువు పూర్తి చేసిన యువత వరకు, అలాగే ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో ఉద్యోగానికి సిద్ధమయ్యేలా శిక్షణనిస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫ్యూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' నినాదంతో పనిచేస్తున్న

ఈ సంస్థలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం 100 ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ దొరుకుతుంది. ఇందుకోసం ఈ సంస్థతో 5,000 పరిశ్రమలకు భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు వాటి అవసరాలకు తగ్గట్లుగా నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. ఇదే స్ఫూర్తితో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ యువతకు సింగపూర్ ఐటీఈతో శిక్షణ ఇప్పించేలా ఒప్పందం కుదుర్చుకుంది. తాజా ఎంవోయూ వల్ల ఐటీఈ పాఠ్యాంశాలను మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. నైపుణ్యాభివృద్ధికి సహకారం లభిస్తుందని వెల్లడించింది. "ఈ భాగస్వామ్యం మౌలిక సదుపాయాల అభివృద్ధి, పునరుత్పాదక ఇంధన వనరులు, పర్యాటకం, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాలలో దీర్ఘకాలిక సహకారానికి మార్గం సుగమం చేస్తుంది. ఈ పర్యటన తెలంగాణ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది" అని ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్ సందర్శించనుంది. సీఎం బృందంలో టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులున్నారు.

విదేశాంగమంత్రితో సీఎం సమావేశం

ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం శుక్రవారం ఉదయం సింగపూర్‌కు చేరుకుంది. విమానాశ్రయంలో తెలంగాణ ప్రవాసులు స్వాగతం పలికారు. అనంతరం సింగపూర్ విదేశాంగ శాఖ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం సమావేశమై పలు అంశాలపై చర్చించింది.

పేదలకు రేషన్ పండగ

పేదల సుదీర్ఘ నిరీక్షణ ఫలించనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలు నూతన కార్డులకు అర్హమైనవిగా పౌరసరఫరాలశాఖ ప్రాథమికంగా గుర్తించింది. ఈ జాబితాను రాష్ట్రంలోని 33 జిల్లాలకు పంపించింది. ఈ నెల 20 నుంచి 24 వరకు నాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, బస్తీ సభలు నిర్వహిస్తారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత తుది జాబితా ఖరారవుతుంది. జిల్లా కలెక్టర్ల ద్వారా వచ్చే జాబితాల మేరకు పౌరసరఫరాల శాఖ కార్డులను మంజూరు చేస్తుంది. జనవరి 26న జారీ ప్రారంభం అవుతుంది.

సమాచారం వడబోత

ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రూ.500కు గ్యాస్ సిలిండర్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు ఆధారం కావడంతో బాగా డిమాండ్ ఉంది. ఇంతక్రితం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు తీసుకుని పరిశీలించేవారు. ఈసారి ప్రభుత్వం కొత్త పద్ధతిని అనుసరిస్తోంది. గత నవంబరులో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేను ఆధారంగా చేసుకుంటోంది. ఆ సర్వే ద్వారా రేషన్‌కార్డులు లేనివారి వివరాలను పౌరసరఫరాల శాఖ తీసుకుంది. కొత్త కార్డులు కావాలన్నవారి, ఇప్పటికే ఉన్నకార్డుల్లో పేర్ల నమోదుకు దరఖాస్తు చేసుకున్నవారి సమాచారాన్ని అధికారులు వడబోశారు. ఈ ప్రక్రియ తర్వాత 6,68,309 కుటుంబాలు కొత్త కార్డులకు అర్హమైనవిగా ప్రాథమికంగా గుర్తించారు. ఈ కుటుంబాల్లో 11,65,052 మంది పేర్లు ఉన్నాయి. గ్రామ, బస్తీ సభల తర్వాత కొత్త కార్డులు... అందులో లబ్ధిదారుల సంఖ్యలో హెచ్చుతగ్గులు ఉంటాయి. ప్రాథమిక జాబితా ప్రకారం హైదరాబాద్‌లో అత్యధికంగా 83,285, వనపర్తి జిల్లాలో అత్యల్పంగా 6,647 కుటుంబాలకు కార్డులు వచ్చే అవకాశం ఉంది.

రేవంత్, ఉత్తమ్ సంతకాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంతకాలతో కూడిన లేఖ రూపంలో కొత్త కార్డులు ఇస్తారు. కొంతకాలం తర్వాత పాతవారికి, కొత్తవారికి కొత్త రూపంలో రేషన్‌కార్డులు జారీ చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ వర్గాల సమాచారం. డిజైన్ ఖరారు కావాల్సి ఉంది.

పలువురు మంత్రులు, ఎంపీలపై సీఎం చంద్రబాబు ఫైర్!

- మొదటి పేజీ తరువాయి

ఫలితాలు అని వారితో నిర్మొహమాటంగా చెప్పారు. ముఖ్యంగా, సోషల్ మీడియా వినియోగంలో విఫలమయ్యారంటూ చంద్రబా బు అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో, పార్టీ సమావేశానికి ఎంపీలు రాకపోవడం ఏంటని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును ప్రశ్నించారు. పార్టీ సమావేశం కంటే ఇతర పనులే ముఖ్యమా? అని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు... ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రుల సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి సమస్యలను ఇన్చార్జి మంత్రులకు చెప్పి పరిష్కరించాలని, ఎమ్మెల్యే తప్పు చేస్తే ఇన్చార్జి మంత్రిదే బాధ్యత అని హెచ్చరించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు... ఇన్చార్జి మంత్రులు, ఎంపీలు, జిల్లాల వారీ పనితీరు ఆధారంగా ర్యాంకులు ప్రకటించారు. చంద్రబాబు ప్రకటించిన ర్యాంకుల్లో కృష్ణా, చిత్తూరు, ఎన్టీఆర్ జిల్లాలు తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. చివరి మూడు స్థానాల్లో కడప, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి జిల్లాలు నిలిచాయి. సోషల్ మీడియా వినియోగంలో మంత్రి ఫరూక్ చివరి స్థానంలో నిలిచారు. ఈ విషయంలో చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలపై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర నిధుల సాధనకు ఎంపీలు, రాష్ట్ర మంత్రుల మధ్య సమన్వయం పెరగాలని అన్నారు. గత ఎన్నికల్లో 53 శాతం అనుకూల ఓటింగ్ నమోదైందని, దాన్ని 60 శాతానికి తీసుకెళ్లడంపై అందరూ కృషి చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

ఏపీ పట్ల మోదీ నిబద్ధతకు రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు

విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. వైజాగ్ స్టీల్ ప్లాంటుకు కేంద్రం ప్యాకేజీ ప్రకటించడం చాలా సంతోషకరం అని పేర్కొన్నారు. ఉక్కు పరిశ్రమను నిలబెట్టాలన్న ప్రధాని నరేంద్ర మోదీ నిబద్ధతకు ఈ ప్యాకేజి నిదర్శనమని వివరించారు. ఏపీ అభివృద్ధి పట్ల మోదీ చిత్తశుద్ధికి రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ప్యాకేజి కేవలం ఓ సంఖ్య కాదని, ఇది వేల కుటుంబాల్లో ఆశలు రేకెత్తించిందని తెలిపారు. కార్మికులు, ప్లాంట్ తో అనుబంధం ఉన్నవారు ప్లాంట్ ను నిలబెట్టుకున్నారని పవన్ వ్యాఖ్యానించారు. "ఆత్మనిర్భర్ భారత్ కల సాకారం క్రమంలో విశాఖ ఉక్కు పరిశ్రమ కూడా ఒకటి. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి ధన్యవాదాలు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో విశాఖ ఉక్కు పరిశ్రమ మనుగడ సాగించడమే కాదు... మరింత అభివృద్ధి చెందుతుంది. వికసిత్ భారత్-2047 నిర్మాణంలో తెలుగువారికి గర్వకారణంలా నిలుస్తుంది. కేంద్ర ప్యాకేజీ కేవలం ఆర్థిక పునరుద్ధరణ మాత్రమే కాదు... మన పెద్దలు త్యాగాలతో రాసిన వాగ్దానాన్ని నెరవేర్చడం. విశాఖ ఉక్కు కోసం ప్రాణ త్యాగాలు మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి" అని పవన్ పేర్కొన్నారు.

బ్రిజేష్ ఆదేశాలు.. ముమ్మాటికి కేసీఆర్ ప్రభుత్వ విజయమే

- మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ చేసిన పోరాటానికి వచ్చిన ఫలితమే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ లేటెస్ట్ ఉత్తర్వులని చెప్పారు. కృష్ణా జలాల కేటాయింపులు రాష్ట్రాల వారీగా ఉండాలి తప్ప ప్రాజెక్టుల వారీగా ఉండకూడదని మొదటి నుంచి కేసీఆర్ చేసిన వాదనతో ఎట్టకేలకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఏకీభవించడం వల్ల నదీ జలాల కేటాయింపుల్లో తెలంగాణకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ కొట్లాడి సాధించిన విజయాన్ని సైతం తమ ఘనతగా చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీ భావదారిద్ర్యానికి నిదర్శనం అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు హరీశ్ రావు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కో ఆడబిడ్డకు రూ.30 వేలు బాకీపడింది: కేటీఆర్

రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని 1.67 కోట్ల మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి రూ.30,000 చొప్పున బాకీ పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఒక్కో మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని విమర్శించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని విమర్శించారు. రైతులకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందన్నారు. ఒక్కో రైతుకు రూ.17,500 చొప్పున బాకీ పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ మహిళలు, రైతులు నిలదీయాలన్నారు.

ఈ నెల 31 నుంచి పార్లమెంటు

బడ్జెట్ సమావేశాలు

ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి నిర్వహించనున్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజునే ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించనున్నారు. బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న 2025-26 వార్షిక బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఇక, మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి.

ఇమ్రాన్ ఖాన్ కు 14 ఏళ్ల జైలు శిక్ష

పాకిస్థాన్ ప్రధాని ఖాన్ కు మరో ఎదురుదెబ్బ తగిలింది. అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్ ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీలను కోర్టు దోషులుగా తేల్చింది. ఈ కేసులో ఇమ్రాన్ ఖాన్ కు 14 ఏళ్ల జైలు శిక్ష, బుష్రాకు ఏడేళ్ల జైలు శిక్షను కోర్టు విధించింది. ఇమ్రాన్ కు 10 లక్షలు, బుష్రాకు 5 లక్షల పాకిస్థానీ రూపాయల జరిమానా విధించింది.

అడియాలా జైల్లో కట్టుదిట్టమైన భద్రత మధ్య న్యాయమూర్తి తుది తీర్పును చదివి వినిపించారు. అల్ ఖాదిర్ ట్రస్టు కేసు వివరాల్లోకి వెళితే... లండన్ లో ఉంటున్న పాకిస్థాన్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలు చేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్ ప్రభుత్వం పాకిస్థాన్ కు పంపగా... ఆ సొమ్మును ఇమ్రాన్ దంపతులు గోల్ మాల్ చేశారనేది వారిపై ఉన్న ఆరోపణ. ఆ సొమ్మును జాతీయ ఖజానాలో జమ చేయకుండా... సుప్రీంకోర్టు అంతకు ముందు రియాజ్ హుసేన్ కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదు నుంచి కట్టడించారనేది వీరిపై ఉన్న అభియోగం. దీనికి బదులుగా ఇమ్రాన్ దంపతులు నెలకొల్పబోతున్న అల్ ఖాదిర్ విశ్వవిద్యాలయానికి 57 ఎకరాలను రియాజ్ హుస్సేన్ ఇచ్చినట్టు చెపుతున్నారు. ఇమ్రాన్ పై ఇప్పటి వరకు 200కు పైగా కేసులు ఉన్నాయి. 2023 ఆగస్ట్ నుంచి ఆయన జైలు జీవితం గడుపుతున్నారు.

ర్యాపిడో, ఓలా, ఊబర్ ద్వారా డ్రగ్స్ సప్లై

రూ.88 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్

2024 నుంచి ఇప్పటి వరకు రాచకొండ పరిధిలో దాదాపు రూ.88 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేశామని సీపీ తెలిపారు. కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని చెప్పారు. పిల్లలు, యువత ఇలాంటి మత్తు పదార్థాలకు బలికావద్దంటే...

ప్రజల సహకారం కూడా కావాలని చెప్పారు. డ్రగ్స్ సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని అన్నారు. వీటిపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కాలేజీల్లోకి వెళ్లి యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. నిన్న జరిగిన కాల్పుల ఘటనకు సంబంధించి తమ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు కూడా వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టారని సీపీ సుధీర్ బాబు తెలిపారు.

సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ పై విచారణకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

గత ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్ గా వ్యవహరించిన సునీల్ కుమార్ అధికార దుర్వినియోగానికి పాల్పడినట్టు అనేక ఆరోపణలు ఉన్నాయి. తాజాగా, సునీల్ కుమార్ పై విచారణకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సునీల్ కుమార్ పై ఉన్న ఆరోపణల విచారణ కోసం ప్రత్యేకంగా విచారణ అథారిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అథారిటీలో ఇద్దరు విచారణ అధికారులను నియమించారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, విజిలెన్స్ డీజీ హరీశ్ కుమార్ గుప్తా ఈ అథారిటీలో విచారణ అధికారులుగా వ్యవహరిస్తారు. సునీల్ కుమార్ పై విచారణ పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా నివేదిక అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

క్రెడిట్ మొత్తం ప్రధాని మోదీకి దక్కుతుంది

వైజీగ్ స్టీల్ ప్లాంట్ పునర్వైభవం కోసం రూ. 11,440 కోట్ల స్పెషల్ ప్యాకేజీని ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మూతపడే స్థాయికి చేరుకున్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఆదుకుంటామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారని చెప్పారు. ప్లాంట్ కు పునర్వైభవం తెచ్చేందుకు సహకరించిన మోదీకి మొత్తం క్రెడిట్ దక్కుతుందని అన్నారు. ఈ ప్లాంట్ వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రలో కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని చెప్పారు. ఉక్కు రెక్కల ఆయుధాలతో ఏపీ సరికొత్త శిఖరాలకు ఎదుగుతుందని, లక్షల మంది జీవితాలను మార్చుతుందని అన్నారు.

ఫిబ్రవరి 5, 6 తేదీల్లో పాల్వంచలో జరిగే ఎస్ఎఫ్ఐ 4వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి.

- బి. వీరభద్రం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.
- కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలలో 4 వ జిల్లా మహాసభల కరపత్ర ఆవిష్కరణ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 17,భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలు పాల్వంచ పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 5, 6 తేదీల్లో జరుగుతున్న నేపథ్యంలో కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాల(కేయూసీఇ) లో 4వ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదనీ, పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, జిల్లాలో కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా అప్ గ్రేడ్ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కే జీ బీ వీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ మరియు ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామనీ, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. నల్లమల్ల సురేష్ వంటి అనేక మంది విద్యార్థి అమరవీరులు ప్రాణ త్యాగం చేసిన త్యాగాల గడ్డపై 4వ మహాసభలు నిర్వహించడం చారిత్రాత్మకం అన్నారు. జిల్లా మహాసభలకు జిల్లాలోని 23 మండలాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు, భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదంకై విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్, జిల్లా నాయకులు బి సాయి, నవీన్ , నాగేష్, వరుణ్ , తేజ తదితరులు పాల్గొన్నారు.

ఛలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్ర ను విజయవంతం చేయండి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు

సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు ఈనెల 19న శనివారం మానుకోట పట్టణంలో అనంతరం నుండి అమరవీరుల స్తూపం వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రకు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని మరియు గృహాన్ని నిర్మించుకునేందుకు 10 లక్ష రూపాయలు సహాయం చేస్తానని ప్రకటించింది . 6 గ్యారంటీల పథకంలో 6వ గ్యారంటీగా ఈ అంశాన్ని పొందుపరిచింది . మిగతా 5 గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ ఆ అంశాలను పత్రికా ముఖంగా సమావేశల లో చెప్పడం జరుగుతుంది . 6వ గ్యారంటీ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాత్రం ఎక్కడా కూడా ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రస్తావించడం లేదు ఎందుకని ? తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వానికి ఏమీ అన్యాయం చేశారు . గత ప్రభుత్వం కూడా ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . అప్పుడు ఉద్యమకారులందరూ తమ బలాన్ని గడిచిన ఎన్నికలలో గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దెదించారు . సోనియా గాంధీ మీద మాకు అపారమైన గౌరవం ఉంది . ఇకనైనా సోనియా గాంధీ చొరవతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మాకు నమ్మకం ఉంది . ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , పగడాల నరేందర్ , రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ రెడ్డబోయిన వరలక్ష్మి , లింగనబోయిన సతీష్ , బట్టు రాజేంద్ర నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , బాలిని భాస్కర్ రెడ్డి , కామని అనంతలక్ష్మి , స్వరూప రెడ్డి , ధనలక్ష్మి , జయ , పద్మ తదితరులు పాల్గొన్నారు .

నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు ....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- 30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు
- దశల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం
- ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి 17:నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ బల్లేపల్లి జయనగర్ కాలనీలో ఎల్.ఆర్.ఎస్. నిధులు 2 కోట్లతో చేపట్టిన సైడ్ డ్రైన్ నిర్మాణం, ఖమ్మం ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎస్సి కాలని చర్చి వరకు జయనగర్ కాలనిలో రోడ్డు పురోగతి పనులు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి.నిధులు ఒక కోటి 25 లక్షలతో 3 వ డివిజన్ నందు సి.సి.రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో దివంగత కార్పొరేటర్ జగన్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన డివిజన్ లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

గతంలో ఖానాపురం, బల్లెపల్లి, బాలాపేట్ నుంచి ఖమ్మం పట్టణంలో వచ్చిన వరద నివారణకు 200 కోట్లతో సర్ ప్లస్ నీరు ధంసలాపురం మీదుగా మళ్ళీ మున్నేరు వెళ్ళే విధంగా కాలువ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని అన్నారు. ఖమ్మం ఖిల్లా, వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి చర్యలు ప్రణాళికలు చేపట్టామని, ఈ రోజు వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు 3 కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోప్ వే ద్వారా సందర్శకులు వెళ్లేందుకు, పర్యాటక కేంద్రంగా తయారు చేసేందుకు 30 కోట్లతో పనులు చేపట్టామని అన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనవరి 26 నుంచి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను ప్రారంభిస్తామని అన్నారు. మొదటి దశలో అత్యంత పేదలకు ప్రభుత్వ సహాయం అందుతుందని, తరువాత దశలవారీగా అర్హులందరికీ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని, ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు.

ఉగాది నుండి రేషన్ కార్డుల క్రింద సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం మన జిల్లాలో లక్ష టన్నులు అధికంగా ధాన్యం సేకరణ జరిగిందని అన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నూతన వైద్య కళాశాల జిల్లాకు రావడంతో పాటు జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే మన పి.హెచ్.సి. లు, ఏరియా ఆసుపత్రిలను మంత్రి చొరవ వల్ల అభివృద్ధి చేసుకుంటూ పోతున్నామని అన్నారు.

విద్యా రంగంలో మన పిల్లలు అద్భుతంగా ఎదగాలనే ఆకాంక్షతో జిల్లాలో 60 ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులు ప్రవేశ పెట్టామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు అవసరమైన మౌళిక వసతులు కల్పించుకుంటూ పోతున్నామని అన్నారు.

జిల్లాలో 575 కోట్ల రూపాయలతో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 160 కోట్ల బోనస్ ఇచ్చామని అన్నారు. భక్త రామదాసు, నాగార్జున సాగర్, ఇతర ఎత్తిపోతల పథకాల క్రింద సాగు సజావుగా అందేలా చర్యలు చేపట్టామని అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర రావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి నెలాఖరుకు వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు గ్రౌండింగ్ అవ్వాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కుటుంబానికంతటికి ఆహ్లాదం కల్గించాలి
- పర్యావరణ హిత పార్క్ గా రూపకల్పన
- వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పై అధికారులతో కలిసి సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి- 17:వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు ఫిబ్రవరి నెలాఖరుకు గ్రౌండింగ్ అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం అటవీ శాఖ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనుల కార్యాచరణ పై అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైరా హైవే రోడ్ నుండి వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత భూ యజమానులతో సంధి చర్చలు జరిపి భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. రోడ్డు నిర్మాణంతో భూ ధరలు పెరిగి, యజమానులు లాభపడతారన్నారు. అర్బన్ పార్క్ వెనుక భాగం ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. సరిహద్దు వివాదాల వద్ద జాయింట్ సర్వే చేపట్టే, సమస్యలు పరిష్కరించాలన్నారు.

హైవే రోడ్ పై అర్బన్ పార్క్ వెళ్లే చోట మంచి ఆకర్షణీయమైన ఆర్చ్ ఏర్పాటుచేసి, బస్ స్టాండ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. అర్బన్ పార్క్ కు మినీ బస్ లు నడిపేలా కార్యాచరణ చేయాలన్నారు. అర్బన్ పార్క్ వద్ద పార్కింగ్ కు ఏర్పాట్లు చేయాలన్నారు. బయటి తినుబండారాలకు అనుమతి ఇవ్వవద్దని, పార్క్ లోపలి క్యాంటీన్ పదార్థాలను మాత్రమే అనుమతించాలని అన్నారు. క్యాంటీన్ ను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని, బయో వస్తువులు మాత్రమే వాడేలా చూడాలన్నారు. వాటర్ పాయింట్స్, డస్ట్ బిన్ లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలన్నారు. నామ సూచికలు ఆకర్షణీయంగా ప్రదర్శించాలన్నారు.

వాకింగ్ ట్రాక్ అధునికీకరించి, వాకింగ్ క్లబ్ లతో మాట్లాడి, వాకింగ్ ట్రాక్ సద్వినియోగం చేసుకునేలా, వాకర్స్ ప్రకృతితో మమేకమై మరింత ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. పిల్లలకు ప్లే జోన్, యువతకు అడ్వాంచర్ పార్క్, యోగా, వాకింగ్ ట్రాక్ ఇలా అన్ని వయసుల వారు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్క్ చుట్టూ పెట్రోలింగ్ చేపట్టాలని, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డీవో మంజుల, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఇర్రిగేషన్ ఇఇ రామకృష్ణ, డిఇ రాంప్రసాద్, ఎఫ్ఆర్వో నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాపకొల్లు గ్రామంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 17,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే ప్రక్రియలో భాగంగా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం పాపకొల్లు రెవిన్యూ గ్రామాన్ని సర్వే ప్రక్రియ కోసం" పైలెట్ ప్రాజెక్టు" కింద ఎంపిక చేయటం జరిగిందన్నారు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాపకొల్లు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ప్రాంతం రైతాంగం పెద్ద ఎత్తున తరలివచ్చి పాపకొల్లు బొడ్రాయి సెంటర్ నందు పాలాభిషేకం కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు తరాలుగా ఉన్న తాతల ముత్తాతల కాలం నాటి భూములకు పట్టాలు లేక, హక్కులు పొందలేక ఇన్నేళ్లుగా ఇబ్బంది పడుతున్న (అన్ని విధాలుగా నష్టపోయిన) ఆ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు రోకటి సురేష్ , మున్నూరు కాపు జూలూరుపాడు మండల అధ్యక్షులు రామిశెట్టి రాంబాబు, పాపిన్ని జనార్ధన్, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ యూత్, రైతులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

పర్యాటకులు సందర్శించడానికి ముస్తాబవుతున్న గిరిజన మ్యూజియం.

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 17,, పర్యాటకులు సందర్శించడానికి ముస్తాబు చేస్తున్న గిరిజన మ్యూజియం పనులు సాధ్యమైనంత తొందరగా మిగిలిన పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభించే విధంగా కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను ఆయన సందర్శించి జరుగుతున్న పనులను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ పిల్లలు ఆడుకునే విధంగా క్రీడా పరికరాలు మరియు మ్యూజియంలో అమర్చిన సోలార్ విద్యుత్ లైట్ల ఏర్పాట్లు చాలా వరకు పూర్తి చేయడం జరిగిందని, అలాగే పర్యాటకులు బోటింగ్ చేయడం కోసం ఏర్పాటుచేసిన కుంటను పూర్తిగా శుభ్రం చేయించాలని, స్టాల్స్ ఏర్పాట్లు మరియు గిరిజన వంటకాలు తయారు చేసే ప్రదేశాలు, చుట్టుపక్కల ఉన్న చెత్తను తొలగించాలని గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ కు ఆదేశించారు. మ్యూజియం చూడడానికి వచ్చే పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉన్నందున అందరూ ప్రత్యేక దృష్టి సారించి అన్ని సౌకర్యాలు సమకూరే విధంగా చూడాలని అన్నారు. ప్రస్తుతం మ్యూజియం నకు సుందరీకరణ పనులు జరుగుతున్నందున మ్యూజియం సిబ్బంది క్రీడాస్థలం లోని పరికరాలు మరియు సోలార్ విద్యుత్ లైట్లు, లాంతర్లు ఇతర వస్తువులపై ప్రత్యేకంగా నిఘ పెట్టి ఉంచాలని, ఏ వస్తువు దొంగిలించబడ్డ సంబంధిత కాపలాకాసే మ్యూజియం సిబ్బంది బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఎఫ్ డి ఓ ఉదయ్ కుమార్, ఏ సి ఎం వో రమణయ్య, డి ఈ హరీష్, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, ఏ డి ఎం హెచ్ ఓ చైతన్య, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

వెలుగుమట్ల అర్జున్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలి....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- వెలుగుమట్ల పార్క్ బౌండరీ వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు
- పార్క్ వద్ద ప్లాస్టిక్ ని బ్యాన్ చేయాలి
- వెలుగుమట్ల అర్జున్ పార్క్ ను సందర్శించిన మంత్రి తుమ్మల

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -17:
వెలుగుమట్ల అర్జున్ పార్క్ ను టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్కును సందర్శించారు. పార్క్ అభివృద్ధి ప్రణాళిక ను మంత్రి పరిశీలించి, పార్క్ లో కలెక్టర్, అధికారులతో కలిసి మొత్తం పార్క్ ను పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలం లోపు వెలుగు మట్ల అర్బన్ పార్కును టూరిస్ట్ స్పాట్ గా అభివృద్ధి చేయాలని అన్నారు. ఖమ్మం చరిత్ర నేపథ్యంతో ఆకర్షణీయంగా ఉండే విధంగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు మంచి పేరు పెట్టాలని అన్నారు.
ఖమ్మంతో పాటు కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంతాలలో కూడా అర్బన్ పార్క్ ల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సహజ సిద్ధంగా అటవీ ప్రాంతాలు ఉండటం మన సంపదని, జిల్లా కలెక్టర్, డి.ఎఫ్.ఓ మంచి కార్యక్రమాలు తీసుకుంటు ముందు కెళ్తున్నారని, కష్టపడి, మనస్సు పెట్టే అధికారులు ఉన్నప్పుడూ, వీరికి సహకరిస్తూ అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ప్రజాప్రతినిధులకు సూచించారు.
వెలుగు మట్ల అర్బన్ పార్కుకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కొంత మంది అనాలోచితంగా తమ భూమి సెంటు, గజం పోతుందని ఆందోళన చెందుతున్నారని, ప్రస్తుతం ఉన్న భూమి విలువ కంటే రోడ్డు వేసిన తర్వాత 10 రెట్లు పెరుగుతుందని అన్నారు. రోడ్డు బాగుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు.
వెలుగుమట్ల అర్బన్ పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నిషేదించాలని, ఇక్కడ క్యాంటీన్ లో కూడా చిరు ధాన్యాలతో తయారు చేసిన పదార్థాలను పెట్టాలని, స్వశక్తి మహిళా సంఘాలచే స్టాల్ ఏర్పాటు చేయాలని అన్నారు.
వెలుగుమట్ల అర్బన్ పార్క్ సంబంధించిన భూమి బౌండరీ ఫెన్సింగ్ చేయాలని అన్నారు. ఫెన్సింగ్ లోపల చుట్టూ రోడ్లు, చెక్ డ్యాంలో నీరు అందుబాటులో ఉండాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి పాత్రికేయులు కూడా సహకరించాలని అన్నారు.
కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే తరాలను పార్క్ కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు పార్క్ అభివృద్ధి చేపట్టామని, గత రెండు నెలలుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అర్బన్ పార్క్ ను సందర్శిస్తున్నారని, ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.
ఖమ్మం నగరానికి పది నిమిషాల దూరంలో 500 ఎకరాలలో పార్క్ ఉండటం అదృష్టమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్ లు ఉపయోగమని అన్నారు. ప్రతి రోజు ప్రస్తుతం వేయి మంది వరకూ సందర్శకులు వస్తున్నారని, పిల్లలకు అడ్వెంచర్ గేమ్స్ మరిన్ని మౌళిక వసతులు కల్పిస్తే భవిష్యత్తులో రోజుకు 2 వేల నుంచి 3 వేల మంది, వారాంతాలలో 6 వేల వరకూ సందర్శకులు వచ్చే అవకాశం ఉందని, దీనికి వల్ల స్థానిక ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని సందేశం ఉగాది, సంక్రాంతి, బతుకమ్మ వంటి పండుగల ద్వారా మన సంప్రదాయంలో ఎప్పటి నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు.
కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, 1977 లో 546 ఎకరాలకు అర్బన్ పార్క్ నోటిఫికేషన్ జరిగిందని అనంతరం భూ పోరాటంలో భాగంగా చాలా వరకు భూమి కోల్పోయామని, 2016లో మంత్రివర్యుల హయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జాయింట్ సర్వే చేసి, దాదాపు 250 ఎకరాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.
గత సంవత్సరం నుంచి మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేస్తూ టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నుంచి 3 కోట్లు మంజూరు చేసి ఇక్కడ బోటింగ్, సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కోటి 28 లక్షల హరిత నిధి నుంచి పార్కుకు మంజూరు అయ్యాయని, ఇక్కడ జింకల పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి వారంలో 5 నుంచి 6 పాఠశాలల నుంచి విద్యార్థులు సందర్శనకు వస్తున్నారని అన్నారు.
గతంలో నెలకు 50 నుంచి 60 వేల ఆదాయం వస్తే ప్రస్తుతం నెలకు 2 లక్షలకు పైగా ఆదాయం వస్తుందని అన్నారు. పార్క్ వద్ద సోలార్ పార్కింగ్ ఏర్పాటు చేశామని, యోగా షెడ్ వద్ద కూడా రూఫ్ పై సోలార్ ప్యానేల్ ఏర్పాటు చేశామని అన్నారు.పార్క్ వద్ద ప్లాస్టిక్ వాడకం నివారణ ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటామని అన్నారు.
ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, శిక్షణ ఐపీఎస్ రుత్విక్ సాయి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం లో జాతీయ రోడ్డు మాసోత్సవాలు, బైక్ ర్యాలీ.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని పిలుపునిచ్చిన ఎం.వి.ఐ సంఘం వెంకట పుల్లయ్య.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జనవరి 17, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశానుసారం భద్రాచలం ఏ ఎస్ పి సూచనల మేరకు భద్రాచలం ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య, సి ఐ వై. సంజీవరావు ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా భద్రాచలం బ్రిడ్జి సెంటర్ వద్ద నుండి బైక్ ర్యాలీని నిర్వహించారు. ఇట్టి ర్యాలీ భద్రాచలం బ్రిడ్జి వద్ద నుండి చర్ల రోడ్డు హోండా షోరూం వరకు వెళ్లి అక్కడ నుండి మరల కూనవరం రోడ్డు సీఆర్పిఎఫ్ క్యాంపు చేరుకొని మరల అంబేద్కర్ సెంటర్ మీదుగా ఫారెస్ట్ చెక్ పోస్ట్ వరకు వచ్చి ర్యాలీ ముగిసిన అనంతరం అంబేద్కర్ సెంటర్లో వాహనదారులకు హెల్మెట్ గురించి అవగాహన కల్పించిన సంఘం వెంకట పుల్లయ్య మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్
ఇట్టి కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, ఎంవిఐ వెంకట పుల్లయ్య మరియు భద్రాచలం పట్టణ ఎస్ ఐ మధుప్రసాద్, భద్రాచలం టౌన్ ఎస్ ఐ విజయలక్ష్మి మరియు ఫైర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ట్రాఫిక్ సిబ్బంది,టౌన్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది,ఫారెస్ట్ సిబ్బంది మరియు ఆర్ టి సి డి ఎం మరియు సిబ్బంది పట్టణ యువత పాల్గొన్నారు.ఇట్టి ర్యాలీ కార్యక్రమంలో సుమారు 100 బైకులు ర్యాలీలో పాల్గొన్నాయి.

తెలంగాణ రక్షణ సమితి టిఆర్ఎస్ (డి) ఆధ్వర్యంలో రైతు ఆకలి దీక్ష.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 17,
టిఆర్ఎస్ (డి) ఆధ్వర్యంలో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలలో రైతుల కోసం రైతు ఆకలి దీక్ష చేపడుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్య నారాయణ తెలియజేశారు. రైతులు రుణమాఫీ లేక, రైతు భరోసా అందక, రైతులకు బ్యాంకుల నుండి రుణాలు అందక, నాణ్యమైన వ్యవసాయ క్రిమిసంహారక, రసాయనిక మందులు అందక, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, కౌలు రైతులకు కౌలు భద్రత చట్టం లేకపోవడం వల్ల, రైతు భరోసా సక్రమంగా అమలు కాకపోవడం వల్ల, రైతులకు సరైన మార్కెటింగ్ గిడ్డంగి సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతూ తెలంగాణ రైతన్న అప్పుల ఊబిలో కూరుకొని పోయాడు. అందుకే తెలంగాణ రైతాంగం కోసం రైతు ఆకలి దీక్షను చేపడుతున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ప్రకటించారు.
తెలంగాణ రైతన్న అప్పుల ఊబిలోనే పుడుతున్నాడు, అప్పుల ఊభిలోనే జీవిస్తున్నాడు, అప్పుల ఊబిలోనే మరణిస్తున్నాడు, తన కుటుంబానికి అప్పులనే వారసత్వంగా ఇస్తున్నాడు. దీనికి కారణం పాలకులు కాదా అని ప్రశ్నిస్తున్నాను.
రైతు పండిస్తున్న వరి, మిర్చి, పత్తి, పసుపు, మొక్క జొన్న, చెరకు, మొదలైన పంటలకు నాణ్యమైన వ్యవసాయ విత్తనాలు అందడం లేదు. మధ్య దళారుల వల్ల రైతు ఆర్థికంగా నష్టపోతున్నాడు. బ్యాంకులు సకాలంలో రుణాలు ఇవ్వాలి. గ్రామీణ బ్యాంకులు, ప్రైమరీ అగ్రికల్చరల్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ రైతులకు పండించే పంటలకు వడ్డీ లేని రుణ సౌకర్యాలను కల్పించే స్థితి తెలంగాణలో వచ్చినప్పుడే రైతు రాజుగా, రారాజుగా తెలంగాణకు వెన్నుముకగా నిలుస్తాడని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

మొగిలిపాకలో,శ్రీ అభయ ఆంజనేయ గుడి కమిటీ చైర్మన్ గా,ముద్దసాని లక్ష్మారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక.

- ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం .
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు, మామిడి సత్తిరెడ్డి సమక్షంలో.

సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 17 :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో.
శ్రీ అభయ ఆంజనేయ గుడి కమిటీ చైర్మన్గా ముద్దసాని లక్ష్మారెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ధర్మకర్తలుగా ముద్దసాని జయసింహారెడ్డి, ముద్దసాని మంజుల, జాడిగే వెంకన్న మొగిలి పాక పరశురాములను ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేయించినారు.
ముఖ్య అతిథులుగా మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారి పాల్గొన్నారు.
గుడి చైర్మన్ మాట్లాడుతూ , శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం దేవాలయము గుడిని అన్ని విధాలుగా పాలకమండలి ద్వారా గ్రామ పెద్దల ద్వారా విరాళ దాతల ద్వారా గుడికి కావలసిన సదుపాయాలు, వాటర్ సౌకర్యము, గుడి మండపము, గుడి చుట్టూ ప్రహరీ గోడ గేటు, ఏర్పాటు చేస్తామని, అన్నారు.
మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి సహకారము, ఎంపీ సహకారము మంత్రి గారి సహకారము తీసుకుంటామని గుడికి కావలసిన మౌలిక వసతులు, అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మాట్లాడినారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పబ్బు ఎల్లయ్య గౌడ్ మరియు మండల నాయకులు, యుగేందర్ రెడ్డి వెంకట పాపి రెడ్డి వంగాల అశోకు గౌడు, రామచంద్ర రెడ్డి రాజశేఖర్ రెడ్డి సహదేవ్ ముద్దసాని మచ్చేందర్ రెడ్డి సిద్దయ్య విశాఖ రెడ్డి అంజిరెడ్డి జక్కుల ముత్యాలు గంట బిక్షం నరేందర్ చారి జైపాల్ రెడ్డి నవీన్ రెడ్డి ఆనంద చారి మొగిలి పాక పాపయ్య మొగిలిపాక స్వామి పాల్గొన్నారు.

హైదరాబాద్ లో సీఎం పీఎఫ్ 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 17, కోల్ మైన్స్ ప్రావిడెండ్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎం పీఎఫ్వో) 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశంలో శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో జరిగింది. కేంద్ర బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పింఛన్దారుల సంక్షేమం దృష్ట్యా పింఛన్ నిధి సుస్థిరత కు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. తొలి సారిగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సీఎం పీఎఫ్ అధికారులు, బొగ్గు కంపెనీల ప్రతినిధులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి ద్వారా దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం కోసం సీఎం పీఎఫ్ ద్వారా సేవల అందిస్తున్న విషయాన్ని బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ గుర్తు చేశారు. ఈ పింఛన్ సేవలను మరింత మెరుగు పరచడంతో పాటు, కార్మికులకు పింఛన్ భద్రతను కల్పించడంపై విస్తృతంగా చర్చించారు. పింఛన్ నిధిని ఆర్థికంగా పరిపుష్టి పరచడం, పింఛన్ నిధిని అత్యంత పారదర్శకంగా సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, సంయుక్త కార్యదర్శి, ఫైనాన్సియల్ సలహాదారు మిస్ నిరుపమా కొట్రూ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్, సీఎం పీఎఫ్ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, యూనియన్ల నుంచి బోర్డు ఆఫ్ ట్రస్టీలు రామేంద్ర కుమార్, కె.లక్ష్మారెడ్డి, డిడి.రామానందన్, రాకేశ్ కుమార్, ఆశీశ్ క్రిష్ణ మూర్తి, డి.ఎన్.సింగ్, సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, ఎస్ఈ సీఎల్ సీఎండీ డాక్టర్ ప్రేమ్ సాగర్ మిశ్రా, కోలిండియా డైరెక్టర్ (పర్సనల్) డాక్టర్ వినయ్ రంజన్, డైరెక్టర్ (ఫైనాన్స్) ముకేశ్ అగర్వాల్ హాజరయ్యారు. సింగరేణి డైరెక్టర్లు డి.సత్య నారాయణ రావు, శ్రీజ.వెంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం (వెల్ఫేర్) శ్రీనివాసరావు, సీఎం పీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 17,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం ఇల్లందు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందు ఆర్యవైశ్యులందరూ కలిసికట్టుగా ఉంటూ సమాజ సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అంతేకాకుండా ఆర్యవైశ్యులు విద్యా ,వ్యాపారం రంగంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, కండె రమేష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, గోరంట్ల విజయ్, వాసవి క్లబ్ అధ్యక్షుడు రవి కిరణ్, మధుబాబు, గందె సురేష్, చందా భద్రం, సత్యందర్, నాగరాజు, గౌరిశెట్టి నాగేష్, రామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక తోడ్పాటును అందించిన ఎమ్మెల్యే తెల్లం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 17,దుమ్ముగూడెం మండల పరిధిలోని టి.కొత్తగూడెం గ్రామంలోని నిరుపేద కుటుంబీకులు..."శ్రీ కారం చెంచయ్య" ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయి, అభాగ్యులగా మారిన తరుణంలో స్థానిక భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ క్లబ్ వారి సహకారంతో స్థానిక మండల నాయకుల సమన్వయం తో భాదితులకు అవసరపడే నిత్యవసర ఇంటి సామగ్రి మరియు ఆర్థికంగా కొంత నగదును
ఏర్పాటు చేస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలిచిన నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు. ఈ కార్యక్రమంలో దుమ్మగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు...!!

క్రీడలతో విద్యార్థులకు శారీరక మానసిక ఉత్సాహం.

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పద్మ..
- ఉత్సాహ భరిత వాతావరణంలో డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి ఆటల పోటీలు.....!

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 17, జిల్లాస్థాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థుల కు కోకో మరియు కబడ్డీ పోటీలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో అట్టహాసంగా శుక్రవారం నిర్వహించారు. ఈ ఆటల పోటీలను ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ అటానమస్ హోదా పొందిన తరువాత విద్యార్థులకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులందరికీ కబడ్డీ మరియు కోకో పోటీలు నిర్వహించి వారికి క్రీడల పట్ల గల ఆసక్తిని నింపడం జరుగుతుందని తెలిపారు. క్రీడలతో విద్యార్థులకు మానసిక శారీరక ఉత్సాహము లభిస్తుందని విద్యతోపాటు క్రీడలకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ ఆటల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి నేడు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పిడి పొట్ల పువ్వు శ్రీనివాసరావు మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె మాధవి డాక్టర్ టి అరుణ కుమారి డి రమేష్ డాక్టర్ వేముల కామేశ్వరరావు డాక్టర్ కొండలరావు విజయ ప్రసాద్ పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ ఎన్ శ్రీదేవి బాబ్జి ఖాన్ దీపిక రమేష్ ధర్మారావు భాను ప్రకాష్ కావ్య కరిమా శ్రీను ఏసురత్నం కరుణాకర్ పర్వీన్ వివిధ జూనియర్ కళాశాల పి ఈ టిలు మరియు పిడీలు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అనాధ శరణాలయాల ను తనిఖీ నిర్వహించిన న్యాయ మూర్తి జి.భానుమతి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 17, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికారా సంస్థ కార్యదర్శి జి.భానుమతి కొత్తగూడెంలో ఉన్న స్నేహలత సంధ్యలత పిల్లల మరియు వృద్ధాశ్రమం, శ్రీ జ్యోతి అనాధావృద్ధాశ్రమం, శ్రీ సత్య సాయి అనాధ వృద్ధాశ్రమాలను సందర్శించి వారికి కల్పిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగ న్యాయ మూర్తి ఆశ్రమ నిర్వాహకులను తగు సూచనలు ఇస్తూ సౌకర్యాలు మెరుగు పరుచుకోవాలని ఆదేశించారు. ఆశ్రమాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ కు దరఖాస్తును ఇవ్వడం ద్వారా ఉచితంగ పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

1.150 కేజీల ఎండు గంజాయి స్వాధీనం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 17,ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సీఐ, సీ హెచ్. శ్రీనివాస్ మరియు సిబ్బంది కూనవరం రోడ్ లోని ఆర్టిఏ కార్యాలయం ఎదురుగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన మల్లె శివ మరియు శీలం మోహన్ కృష్ణ లు గుంటూరుకు భద్రాచలం మీదుగా సీలేరు నుండి ఎండు గంజాయి బజాజ్ పల్సర్ బైక్ మీద 1.150 కేజీల ను తరలిస్తున్నారని సమాచారం మేరకు అదుపులోకి తీసుకుమారు. వీరి వద్ద ఒక సెల్ ఫోన్, పల్సర్ బైక్, ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుమారు. తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ కు తరలించారు. ఈ తనిఖీల లో హెడ్ కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్, వెంకట్,విజయ్, హనుమంతరావు, ఉపేందర్ పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో సాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు...

కృష్ణా జలాలకు పూజ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెబ్బేరు జనవరి17 (సి కే న్యూస్)ఖిల్లా ఘణపురం మండలం మల్కాపురం గ్రామానికి చేరుకున్న కృష్ణమ్మ జలాలకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూజలు చేశారు.సాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారమని గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు నాయకులకు అధికారులకు విన్నవించుకున్న గ్రామానికి అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కృష్ణ నీటిని గ్రామానికి మళ్ళించారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.గతంలో నీరొచ్చిన పొలాలపై పడి రైతు పొలాలకు అందేది కాదని నేడు డి8 కాలువ నుంచి నేరుగా గ్రామానికి నీరందడంపై గ్రామస్తులు హర్షణ వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ వెంకటయ్య,వెంకట్రావు, నాయకులు సాయిచరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్,ప్రకాష్,కొండారెడ్డి,మండల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

రోబోటిక్ జెయింట్ రిప్లేస్మెంట్ అనేది ఒక కొత్త శస్త్ర చికిత్స.

- రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ ఖచ్చితమైన సరైన విధానం.
- రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ కీ హెూల్ సర్జన్ సీనియర్ ఆర్థోపెడిక్ డాక్టర్ సునీల్.
- లెజెండ్ ఇన్ రోబోటిక్ జాయింట్ రిప్లేస్ మెంట్
- అవార్డు అందుకున్న డాక్టర్ సునీల్.
- మోకాలి అరుగుదల సహజమని, మొదటి రెండు స్టేజీల లో మాత్రమే ఇంజక్షన్లు పనిచేస్తాయి.
- చాలా మంది శస్త్రచికిత్సకు భయపడి ఇంజక్షన్స్ మాత్రమే చేసుకుని మోసపోతున్నారు.
- రోబోటిక్ మోకాలి శస్త్ర చికిత్స చేయించుకున్న ఉషారాణి, విజయలక్ష్మి తమ అనుభవాలు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 17,కొత్తగూడెంలో డాక్టర్ సునీల్ దాచేపల్లి వినియర్ అర్థోపెడిక్ రోబోటిక్ జెయింట్ రీప్లేస్ మెంట్ కీ హెూల్ సర్జన్ యనోద హాస్పిటల్ సోమాజిగూడ హైద్రాబాద్ వారు కొత్తగూడెం హెూటల్ సూర్య ప్యాలెస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ గాంధీ మెడికల్ కాలేజీలో చదువు అభ్యసించిన తర్వాత 10 సం?లు లండన్ లో అల్యాధునిక పద్ధతుల ద్వారా ట్రైనింగ్ పొందడం జరిగింది. మరల 2014 లోమన భారత దేశానికి తిరిగి వచ్చారు, లండన్ లో లండన్ లో అభ్యసించిన అత్యధిక పద్ధతులు ఇప్పుడు మేము అమలు చేస్తున్నాము.రోబోటిక్ జాయినల్ రిప్లెమెంట్ అనే అత్యాధునిక పద్ధతి ఈమధ్య కాలంలో వచ్చిన పద్ధతి. దానిని కూడా పేషెంట్ కు అందిస్తున్నాను ఇప్పటి వరకు నేను అన్ని రకాల ఆపరేషన్స్ కలిపి 18 వేల కు పైగా చేశారు. . దానికి కూడా పేషెట్లు అందిస్తున్నాను. ఇప్పటి వరకు అన్ని రకాల ఆపరేషన్స్ కలిపి 18 వేలకు పైగా చేయడం జరిగింది. దీనిలో 500 పైగా రోబోటిక్ జాయింట్ రిప్లేస్ మెంట్ సర్జరీలు చేశారు. భారత దేశంలో నేను చేస్తున్న సేవలు గుర్తించి బ్రైటింగ్టన్ హాస్పిటల్ మాటిస్సర్ – యు.కె వారు 6 నెలల క్రితం నా సేవలకు గాను స్వర్ణ పథకం అదే విధంగా టైమ్స్ ఆఫ్ ఇండియాని హెల్త్ సైన్స్ వారు నా సేవలకు గాను ఒక నెల క్రితం లెజెండ్ ఇన్ రోబోటిక్ జాయింట్ రిప్లేస్మెంట్ అవార్డును కూడా అందించారు. మోకాళ్ళ అరుగుదల అనేది మనము రోజు చూస్తున్నదే, దానిని అలా వదిలేస్తే. తర్వాత రోజులలో బాత్రూం వరకు నడవడం కూడా కష్టతరం అవుతుంది. మనము ఆఖరి రోజు వరకు కుడా మన సొంతంగా బాత్రూం వెళ్లి రావాలి. ఎందుకంటే వేరొకరి సహాయం –తీసుకోవడం అంతగా బాగుండదు. కనుక ఇప్పుడు మోకాళ్ళ అరుగుదలకు పలు రకాల చికిత్సలు వచ్చాయి. మొదటి, రెండు స్టేజిల్లో ఇంజక్షన్ తీసుకోవచ్చు. కాని ఆఖరి రెండు స్టేజిలలో శస్త్ర చికిత్స మాత్రమే పనిచెప్పింది. ఎందుకంటే అప్పటికి గుజ్జు మొత్తం పోయి కొత్త గుజ్జు రావడం జరగదు.చాలా మంది శాస్త్ర చికిత్సకు భయపడి ఇంక్షన్ మాత్రమే చేసుకొని చాలమంది మోసపోతున్నారు. మీట త్వరగా ఈ మోకాళ్ళ అరుగుదలను కనుక్కొని శస్త్రచికిత్స చేసుకోవడం మంచిది. మొదటి స్టేజిలో ఇంజక్షన్లు పనిచేస్తాయి. మోకాళ్ళు మార్పిడి అనేది మన ఇండియాలో చాలా సంఎఎల నుండి చేస్తున్నాము, కొత్త కొత్త పద్ధతులు వస్తూ ఉన్నాయి. దానిలో రోబోటిక్ జెయింట్ రిప్లేస్మెంట్ అనేది ఒక కొత్త శస్త్ర చికిత్స దానిలో వేసే పరికరం చాలా రకాలుంటాయి. మాములుగా చేతులో సర్జరీలు చేసినప్పుడు కొన్ని సార్లు దానిలో ఆంగల్స్ తేడా రావచ్చు. అదే రోబో లో చెస్తే ఖచ్చితంగా, సరైన కటింగ్ విధానం బాగుంటుంది. ప్రెసిషన్ చాలా కరక్టేగా వుంటుంది అని డాక్టర్ సునీల్ దాచేపల్లి సీనియర్ ఆర్థోపెడిక్ రోబోటిక్ జెయింట్ రీప్లేస్ మెంట్ కీసర్ సర్జన్ యనోద హాస్పిటల్ సోమాజిగూడ హైద్రాబాద్ వారు అన్నారు. ఉదాహరణకు మనము వాడే చెప్పులు సరిగ్గా వాడకపోతే ఒకవైపు తొందరగా అరిగిపోతాయి దానివల్ల వెంటనే మనం చెప్పులు మార్చుకుంటాము. అలాగే మోకాలులో కూడా అరుగుదలను గుర్తించి మోకాలు మార్పిడి చేయాల్సి ఉంటుంది. ఈ రోబోటిక్ సమయంలో మోకాల మార్పిడి చేస్తే ఎక్కువ రోజులు మన్నిక వస్తుంది ఇప్పుడు మేము చేసే పరికరం ఆక్సి నియం. ఇది ప్రపంచంలోనే బెస్ట్ ఇంప్లాంట్ మెటీరియల్ దీనితో ఎక్కువ రోజులు మన్నిక జీవితకాలం మరొక శాస్త్ర చికిత్స చేయకుండా ఉపయోగపడుతుంది. అందుకని మేము ఇప్పుడు లేటెస్ట్ పరికరం టెక్నాలజీ తో సర్జరీ లు చేస్తున్నాము. పేషెంట్ కూడా చాలా సంతోషంగా ఉంటున్నారు నొప్పి తక్కువగాను కట్టింగ్ చిన్నవిగా ఉండడం వలన త్వరగా కోరుకుంటూ అన్నిటికన్నా ముఖ్యంగా ఫిజియోథెరపీ అందరి భయం ఫిజియోథెరపీ కానీ ఈ రోబోటిక్ సర్జరీ వలన అలా ఉండదు నొప్పి చాలా తక్కువగా ఉంటుంది. మొదటి మోకాలు మూమెంట్ ఇస్తాము కావున ఫిజియోథెరపీ చేయడం చాలా సులువు కావున ఈ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీ వలన చాలా ప్రయోజనా లు ఉన్నాయి కావున ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి వారి ద్వారా అందరికీ తెలిసే విధంగా ఈ ప్రెస్ మీట్ నిర్వహించామని డాక్టర్ సునీల్ అన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం వారు రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ చేసుకున్న పేషెంట్లు ఉషారాణి విజయలక్ష్మి వారి అనుభవాలను వివరించారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పిఎఫ్ వివరాలు, పెనాల్టీ రద్దు, సమయానికి వేతనాలు చెల్లించాలి.

ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 17,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పిఎఫ్ వివరాలు, పెనాల్టీ రద్దు, సమయానికి వేతనాలు చెల్లింపు తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శు క్రవారం సాయంత్రం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ కి కాంట్రాక్ట్ కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు కని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి సి ఎం పి ఎఫ్ వివరాలు అందజేయడంలో అన్ని ఏరియాల కంటే మణుగూరు ఏరియా ముందు వరుసలో ఉండేదని ఈసారి ఎందుకో గత మూడు సంవత్సరాల కు సంబంధించిన వివరాల జమ పాస్ బుక్స్ అందజేయడం లో చాలా జాప్యం జరిగిందని. ఈ విషయమై ఐ ఎఫ్ టి యు గా ఎప్పటికప్పుడు పిఎఫ్ అధికారుల దృష్టికి అలాగే సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకు వస్తున్నామని అయినా ఎందుకో ఇంకా ఈ సమస్య పరిష్కారం కాలేదన్నారు. దయచేసి రెండు వేల ఇరవై నాలుగు మార్చి వరకు మణుగూరు ఏరియా అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల కు అదే విధంగా ఏరియా స్టోర్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రైవేటు వాహన డ్రైవర్లకు ఉద్యాన వనాలు (పార్క్) కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన సి ఎం పి ఎఫ్ జమ వివరాల పాస్ బుక్కులు అందజేయుటకు ఏరియా సింగరేణి యాజమాన్యం ద్వారా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్ ద్వారా యాజమాన్యం విధిస్తున్న అమానవీయ గైర్హాజరు పెనాల్టీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే ప్రతినెల ఏడవ తేదీ కల్లా కాంట్రాక్టర్లు కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించే విధంగా చూడాలని ,ఓ సి–4 కోల్ ట్రాన్స్ పోర్ట్ టిప్పర్ డ్రైవర్ల క్లీనర్ల కు సంబంధించి ఐదు వేల రూపాయల ప్రత్యేక ప్రోత్సాహక బహుమతి వెంటనే వారికి చెల్లించేలా చూడాలని,పీకే ఓసి వాషింగ్ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికుల పెరిగిన వేతనాల ఏరియర్స్ చెల్లించాలి ఆ వినతి పత్రంలో ఏరియా యాజమాని కోరినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, నల్ల రమేష్, ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్, సాధన పల్లి రవి,ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు నునావత్ బాలు, జే వి ప్రసాద్, కే గురుమూర్తి, కే నాగేశ్వరరావు, యు శివరామకృష్ణ, షేక్ రజబ్ అలీ, ఎం వెంకటేశ్వర్లు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బూడిద యాదగిరి వెల్వర్తి గ్రామం.

సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 17. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి బూడిద యాదగిరి ఉద్యోగరీత్యా బైక్ మీద వెళ్తూ వలిగొండ బోనగిరి మధ్యన అనాజిపురం స్టేజి దగ్గర వెనక నుండి లారీ ఢీకొట్టడం వలన తీవ్ర గాయాలు అయినందున యాదగిరిని పైలెట్ మెన్ లింగస్వామి 108 వాహనం ద్వారా లాలగూడా ఆస్పత్రికి తీసుకువెళ్లి సమయంలో మార్గమధ్యలో మృతి చెందినారు.

యదేచ్ఛగా బహిరంగంగా బెల్ట్ షాపులు నిర్వహణ...

కన్నెత్తి చూడని అధికారులు పట్టించుకోని ఎక్సైజ్ శాఖ..

సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :

వాజేడు మండల పరిధిలో..వీధికి ఒక బెల్టు షాపు... పేరుకె కిరాణా దుకాణం...నడిపేది. మద్యం బెల్ట్ దందా...వైన్ షాప్ దక్కించుకున్న నిర్వాహకుడు చిన్న చిన్న బెల్టు షాపులకు మద్యాన్ని నేరుగా ఆటోలతో సప్లై చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.షాపు నిర్వాహకులకు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా.. జోరుగా సాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా బెల్ట్ షాపులను నిరోధిస్తున్నట్లు ప్రకటించారు. కానీ,పల్లెలో మారుమూల తండాల్లో గ్రామాల్లో మత్తులో జోగుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధిన పాలవుతున్నారు.వాజేడు మండల పరిధిలో పలు గ్రామాల్లో బహిరంగంగా బెల్ట్ షాపులు ఎదేచ్ఛగా నిర్వహిస్తున్నారు.

అధిక సంఖ్యలో గ్రామాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూఉంటే నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఒకవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవనం ఉపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచుతున్నారు.

ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదని బహిరంగంగా ప్రజల ఆరోపిస్తున్నారు.మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతుంది. ఊరు ఊరు బెల్ట్ షాపులు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసే సంపాదించిన సొమ్మును మద్యానికి విచ్చేస్తూ, కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ దుకాణాలు నిర్వహించడంతో యువత పెడదారి పడుతున్నారు.అనేకమంది పేరుకే కిరాణ దుకాణం నిర్వహిస్తూ, లోపల మాత్రం మద్యం వ్యాపారం కొనసాగిస్తున్నారు.మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పెడుతూ, అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో మద్యం ఏరులై పారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు నిద్ర మత్తు వీడి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ కార్రంగుల నిహారిక గౌడ్

సికె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలో మేడ్చల్ జిల్లా కాగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ మరియు మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో పలు అభిహృద్ధి పనులు ప్రారంభించడం జరిగింది అయ్యప్ప కాలనీ సుస్మిత నగర్ బాలకృష్ణ నివాసం నుండి అయ్యప్ప కాలనీ అయ్యప్ప టెంపుల్ వరకు సడిఎఫ్ ఫండ్ ద్వారా 250 మీటర్స్ 11.లక్షల నిధులతో అ అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు లక్ష్మి నర్సిహ్మ స్వామి కాలనీ కమాన్ నుండి లక్ష్మి నారాయణ నిలయం మరియు శ్రీశైలం హౌజ్ వరకు అండర్ గ్రౌండ్ సడిఎఫ్ ఫండ్ 250. మీటర్స్ 11.లక్షల నిధులతో పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నిహారిక గౌడ్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, బూడిద వెంకటేష్, కోట్ల చెన్నారెడ్డి, బాషపల్లి రమేష్ చారీ, మహేందర్ యాదవ్, లక్ష్మి నర్సిహ్మ స్వామి కాలనీ అధ్యక్షులు కేకే చారీ అనీల్ ముదిరాజ్, అశోక్

దివాకర్, కిషోర్, లక్ష్మి నారాయణ, శ్రీ శైలం, వెంకన్న, రవి, శ్రీకాంత్ నరేష్, శంకరయ్య,మంజుల రవి, భరత్, రాము, విజయ లక్ష్మి, ఉమాదేవి, నాగేందర్, లక్ష్మి రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు

ప్రజాప్రతిభ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో డీఎస్పీ చంద్రభాను, సీఐ సత్యనారాయణ

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జనవరి17,:ప్రజాప్రతిభ డైలీ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఇల్లందు ఆర్సీ ఇంచార్జి శశికుమార్, ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ల ఆధ్వర్యంలో స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఇల్లందు డీఎస్పీ ఎన్.చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణలు శుక్రవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రెండు తెలుగురాష్ట్రాల్లో వెలువడుతున్న ప్రజాప్రతిభ దినపత్రిక సమాజంలోని సమస్యలు, అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ సమాజహితానికై ప్రజాప్రతిభ పత్రిక పాటుపడుతోందని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి, మంచి భావాలతో కూడిన పత్రిక ప్రజాప్రతిభ అని ఈ సందర్భంగా పత్రిక ఇల్లందు ఆర్సీ ఇంచార్జి శశికుమార్ ను డీఎస్పీ చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ యాదవ్, ఉపాధ్యక్షులు సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి, క్లబ్ సభ్యులు రవి, మీవార్త రవికుమార్, దొడ్డ రాజు, సుఖాంత్, రాంబాబు బవేష్ రవి ఉస్మాన్ దొడ్డ రాజు పొడుగు రాంబాబు బొమ్మెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానా లపై పోరాడాలి.

ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే. సీతారామయ్య.

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 17,కేంద్రంలోని మోడీప్రభుత్వం కార్మిక వర్గం మనుగడకు ప్రమాదకరమైన విధానాలను రూపొందిస్తుందని, ప్రభుత్వరంగ సంస్థలను పరిశ్రమలను వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు పూను కున్నదని ఇందులో భాగమే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చారని ఇవి కార్మిక వర్గానికి ఉరితాడు లాంటివని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే.సీతారా మయ్య అన్నారు.కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడితేనే కార్మిక వర్గానికి మనుగడ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఐఎఫ్టియు కార్యాలయంలో ఎండి.రాసుద్దీన్ అధ్యక్షతన రెండు ఐ ఎఫ్ టి యు ల జిల్లా కమిటీల సమావేశం జరిగింది.18న రెండు ఐఎఫ్టియు ల విలీన సభ సందర్భంగా జరిగిన ఈ జిల్లా కమిటీల సమావేశంలో సీతారామయ్య ప్రసంగించారు.శనివారం కొత్తగూడెం క్లబ్లో రెండు ఐఎఫ్టియుల రాష్ట్రస్థాయి విలీన సభ నిర్వహించబోతు న్నట్లు ఈ సభకు రెండు ఐఎఫ్టియు ల రాష్ట్ర అధ్యక్షులు జి.అనురాధ, కృష్ణ అధ్యక్షత వహించగా ఈ సభను జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ ప్రారంభ ఉపన్యాసం చేస్తారని కార్మిక వర్గానికి సంబంధించిన వివిధ అంశాలపై ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు బూర్గుల ప్రదీప్, ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షుడు అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వ రరావు, ఐఎఫ్టియు ఉపాధ్యక్షులు పి.ప్రసాద్, ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాసు లు ప్రసంగిస్తారని వారు తెలిపారు.ఐఎఫ్టియు జిల్లా కమిటీ ఎన్నిక ఈ సమావేశంలో ఐఎఫ్టియు నూతన జిల్లా కమిటీనిఎన్నికచేయడంజరిగింది.అధ్యక్షులుగా కే.సారంగ పాణి,ప్రధాన కార్య దర్శిగా జే.సీతారామయ్య, ఉపాధ్యక్షులుగా తోడేటి నాగేశ్వరరావు డి.ప్రసాద్, మిడిదొడ్డి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు ఎండి.రాసుద్దీన్,ఎన్.సంజీవ్, కొండపల్లి శ్రీనివాస్,కోశాధికారి గా ఎం.మల్లికార్జున్ లు ఎన్నికయ్యారు.

మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు విషయమై బండబావి స్థలాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ : మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ ఓల్డ్ మీర్పేట్ ఎన్టీఆర్ నగర్లో మున్సిపల్ అధికారులతో కలిసి మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు విషయమై బండబావి స్థలాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇంత విశాలమైన స్థలం ఉందని, ఈ స్థలం అభివృద్ధి దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ గతంలో రోనాల్డ్ రాస్ గారి బృందం సందర్శించిందని గుర్తు చేశారు. మల్లాపూర్ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో సహకారం అందించాలని కోరారు. మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు సంబందించిన లెటర్స్ అన్ని జోనల్ కమిషనర్ గారికి ఎస్ఈ గారికి అందించామని ఈ విషయంలో సహకారం అందిస్తే స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందనీ

తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్స్ నుండి డీఈ రవీందర్, డీఈ ఉమా మహేశ్వరి, మెయింటెనెన్స్ నుండి డీఈ రూప, ఏఈ లింగారావు, ఏఈ భారత్, వర్క్ ఇనస్పెక్టర్ చారి మరియు స్థానిక నాయకులు కటార్ల భాస్కర్, నరసింహ గౌడ్, భానురి రాకేష్, వేణు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెంకటచారి, రామకృష్ణ, వాసు చారి, రంగు ప్రసాద్, రాజు, శ్రీనివాస్, శ్యామ్, విజయ్, అంజి, నిసార్ అహ్మద్ గోరి, సంజయ్, కృష్ణ, ప్రవీణ్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నూతన కమిటీ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం జనవరి 17 :- %చీ+హా-హా%టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులుగా గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శిగా కొణిదెన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఖమ్మం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు %వీ%. సతీష్ వ్యవహరించారు. ఈ ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షకులు %చీ+హాం% కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు మరియు ఖమ్మం జిల్లా టి ఎన్ జీవో అడహక్ కమిటీ కన్వీనర్ %డ ంచీ+హాం% కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ పర్యవేక్షించారు, సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ రోజు ఖమ్మం జిల్లా %చీ+హాం% యూనియన్ కార్యాలయం లో టిఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం నియమించ బడిన పరిశీలకులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ మరియు కస్తూరి వెంకట్ ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గ నూతన కమిటీ నియామక పత్ర ఉత్తర్వులు ఖమ్మం జిల్లా నాయకత్వానికి అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్జీఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు టిజేఏస్ చైర్మన్ మారం జగదీశ్వర్ %డ% కార్యదర్శులు ఎస్.ఎం. హుస్సేయిని ముజీబ్ లు నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గాన్ని అభినందించారు ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ నాయకత్వం పనిచేసి సమస్యల పరిష్కారంలో జిల్లా నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ అసోసియేట్ అధ్యక్షులుగా కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారిగా వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఎర్రా రమేష్, బానోత్ శ్రీధర్ సింగ్, సగ్గుర్తి ప్రకాష్ రావు బదావత్ కరణ్ సింగ్, ఎస్. లలిత కుమారి, సహాయ కార్యదర్శిలుగా తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రటరీగా ఎర్రమల్ల శ్రీనివాసరావు ఆఫీస్ సెక్రటరీగా టి.రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీగా సాయి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎండి,అస్లాం ఎన్.విజయ, డి.నాగరాజు, ఇ. రవిచంద్ర, %హాఎ%. రహీమ్ ఖాన్, వాసాల శ్రీను బి, నాగలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నాయకులు పొట్ట పింజర రామయ్య గంగవరపు బాలకృష్ణ, జడ్, ఎస్.జైపాల్ విజయ్ కుమార్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చిలక నరసింహారెడ్డి మరియు వారికార్యదర్శి ఎండి ఫన్యుద్దిన్ (ముక్రమ్) పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు, ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమణ యాదవ్, ఆంజనేయులు వైరా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు వజయ్ పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న శ్రీనివాసరావు మధిర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస రావు రజనీకాంత్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్ రవి కుమార్ పాల్గొని శుభకాంక్షలు తెలియజేసారు

ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని ఆనందోత్సవాలతో నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యవర్గానికి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టి.జె.ఏ.సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షకార్యదర్శులు కస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి పి.ఆర్.టి.యు యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు నాగిరెడ్డి, ఎస్, విజయ్ ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, తెలంగాణ పిఆర్టియు అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు జి.సూర్యప్రకాష్ రావు రెవిన్యూ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేష్, ఎంపీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామినేని భవాని, ఉల్లంగి పద్మ మొదలగువారు అభినందనలు

ఖమ్మం నగర బిఆర్ఎస్ కార్పోరేటర్లతో మాజీ మంత్రి పువ్వాడ సమావేశం

- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిర్వహించిన కార్పోరేటర్ల సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ గా కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా షేక్ మక్బూల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కార్పోరేటర్లు..
- ఫ్లోర్ లీడర్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ను అభినందించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ .

సి కె న్యూస్ ప్రతినిధి:మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులుగా పాలకవర్గ సమావేశంలో ప్రజా సమస్యలకై పోరాడాలని పాలకవర్గ సమావేశంలో ప్రతిపక్ష పాత్ర పోషించి నగర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని పార్టీ పటిష్టకు పాటుపడాలని అన్నారు.మీకు ఏ సమస్య వచ్చిన నేను అందుబాటులో ఉంటానని ఎవరి బెదిరింపులకు భయపడేది లేదని అందరు ధైర్యంగా ఉండాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుపరచని చేతకాని ప్రభుత్వం అని ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి అధికారం అనుభవిస్తూ ఎంజాయ్ చేస్తుందని అన్నారు.

ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించక ఆరు నెలలు దాటింది,నగర సమస్యలు పట్టించుకునే నాధుడే లేడు.శానిటేషన్,వీది లైట్లు,నగర శుభ్రత అనేది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి పట్టించున్న వారు లేరు.

మంత్రులు వచ్చి రివ్యూ మీటింగ్ లు పెట్టడమే కానీ అమలుపరిచే దాఖలాలు లేవు.వార్డులకు అభివృద్ధి నిధులు ఈ రోజు వరకు కేటాయించలేదు.ఇంటి ఇంటికి చెత్త సేకరించే ఆటోలు సైతం మూలనపడ్డాయి.కార్పోరేటర్లు అనే ప్రోటోకాల్ సైతం పాటించడం లేదని అన్నారు.

ఈ సమావేశంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,సీనియర్ నాయకులు %=జీజ% కృష్ణ,సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న ఎల్ టి ఆర్ కేసులను తక్షణమే పరిష్కరించాలి.

ఆదివాసీ సేన డిమాండ్??

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 17, భద్రాచలం ఆర్ డి ఓ కి వినతిపత్రం అందజేసి ఏజెన్సీ ప్రాంతంలో బూర్గంపాడు భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల పెండింగ్ లో ఉన్న ఎల్ టి ఆర్ కేసులను పరిష్కరించాలని ఏజెన్సీ చట్టాలను కాపాడాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే భూ బదలాయింపు నిరోధక చట్టం ఎల్ టి ఆర్/1959,సవరణ చట్టం 1/1970,1349 ఎఫ్ పసలీలను అనుసరించి ఆదివాసీలు కు ప్రత్యేక అభివృద్ధి సంరక్షణ నిమి భారత రాజ్యాంగంలోని అధికరణ 244 ప్రకారం 5 వ షెడ్యూల్ ను ఏర్పాటు చేశారు. అని 5వ షెడ్యూల్నే రాజ్యాంగం లో మరో రాజ్యాంగంగా అభివర్ణిస్తూ ఆదివాసీల గూడెలను 5 వ షెడ్యూల్ ప్రాంతాలని లేదా ఏజెన్సీ ప్రాంతాలని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ప్రత్యేక చట్టాలు అమలు ఉన్నాయి అని భారత రాష్ట్రపతి లేదా రాష్ట్ర గవర్నర్ ఆమోదిస్తే తప్ప ఇతర చట్టాలు ఈ ప్రాంతంలో అమలు కావు ఆదివాసీలకు శాంతి, సూపరి పరిపాలన అందించేందుకు ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసేందుకు అధికారాలు ఇవ్వడం జరిగిందని దీని ఫలితంగా ఏజెన్సీ ప్రాంతంలో కి గోరిజనేతరుల దోపిడీని మరియు అక్రమ వలసలను అరికట్టేందుకు అనేక చట్టాలను రూపొందించారు. కానీ నేడు ప్రభుత్వ భూములను 1/70 చట్టం నిబంధనల కు విరుద్ధంగా గోరిజనేతరులు ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించి అక్రమ కట్టడాలు మరియు బహుళ అంతస్థులు నిర్మిస్తూ,నివసిస్తూ వడ్డీ వ్యాపారాలు చేసుకుంటున్నారు.ఏజెన్సీ ప్రాంతం లో గిరిజనేతర వలస వాదులను ప్రోత్సాహిస్తూ 5 షెడ్యూల్ ప్రాంతం చట్టాలను అన్యాక్రాంతం దురాక్రమణ చేయడం ప్రత్యేక నిబంధనలకు ఉల్లంఘన చేయడం వలన స్థానిక ఆదివాసీలు మరియు ప్రభుత్వం కు నష్టం కల్పిస్తున్నారు షెడ్యూల్ ప్రాంతంలో మైదాన ప్రాంత గిరిజనేతర అక్రమ వలసలు పెరిగిపోయి గిరిజనుల సాంస్కృతి సంప్రాదాయలు ఆచార వ్యవహారాలు స్వేచ్ఛ జీవన విధానానికి తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉన్నందున వలస గిరిజనేతరుల పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటూ సత్వరమే వారిపై ఎల్ టి ఆర్ కేసులు మరియు క్రిమినల్ కేసులు నమోదు చేసి గిరిజనేతరు లు ఆక్రమించిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా మానవహక్కుల సంఘము అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ న్యాయవాదీ లీగల్ అడ్వైజర్ కారం రమేష్,చందా హనుమంత రావు లీగల్ అడ్వైజర్ పాల్గొన్నారు.

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా హ్యాండ్ బాల్ జట్టు కోచ్ గా ఉమా శంకర్

పెబ్బేరు జనవరి17 (సి కే న్యూస్)ఈ నెల 18 నుండి 21 వరకు కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ హ్యాండ్ బాల్ జట్టుకు ఉమా శంకర్ కోచ్ ఎంపికయ్యారని సంయుక్త మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ తకియుద్దీన్ మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్ తెలియజేశారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

ఆధ్యాత్మిక వేడుకలో రికార్డులు

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా సంరంభం మొదలైంది. జనవరి 13న పౌర్ణమినాడు మొదలైన కుంభమేళా ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగుస్తుంది. 45 రోజుల పాటు మినీ భారతాన్ని తలపించే విధంగా సాగే ఈ మహా కుంభమేళా కోసం పవిత్ర త్రివేణీ సంగమమైన ప్రయాగ్‌రాజ్ భక్త జన సందోహంతో కిటకిటలాడనుంది. దాదాపు 40 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి తరిస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది. దేశ జనాభాలో ప్రతి నలుగురిలో ఒకరు వస్తారన్న మాట. వీరే కాకుండా విదేశాలలోని ప్రవాస భారతీయులు, విదేశీయులు కూడా పెద్దసంఖ్యలో ఇప్పటికే ప్రయాగ్ రాజ్‌కు చేరుకున్నారు. ఈ మహా ఉత్సవం కోసం ఏడాది ముందునుంచే ఏర్పాట్లు మొదలయ్యాయి. రూ.12,700 కోట్ల బడ్జెట్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ ఏర్పాట్లు చేశాయి. పవిత్ర స్నానాలు ఆచరించడం కోసం వచ్చే లక్షలాది భక్తుల కోసం త్రివేణీ సంగమం వద్ద ఓ తాత్కాలిక మహా నగరమే ఏర్పాటయిందని చెప్పవచ్చు.దాదాపు పదివేల ఎకరాల్లో లక్షన్నర రెస్ట్ రూమ్‌లు, వేలాది వాష్‌రూమ్‌లు, అంబులెన్స్‌లు, వందలాది పడకలతో తాత్కాలిక ఆస్పత్రులు ఏర్పాటు చేశారు. లక్షల సంఖ్యలో ప్రత్యేక బస్సులు, వేలాది ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. ఒక్క రైళ్ల ద్వారానే దాదాపు రెండు కోట్ల మంది వస్తారని రైల్వే శాఖ అంచనా. ఇక ప్రైవేటు వాహనాల్లో వచ్చే వారి కోసం 5 లక్షల కార్ల పార్కింగ్‌కు సౌకర్యాలు కల్పించారు.కాలుష్య నివారణ కోసం పెద్ద సంఖ్యలో విద్యుత్ వాహనాల వినియోగం, అతిపెద్ద నదీ శుద్ధి కార్యక్రమం, వేల సంఖ్యలో పారిశుద్ధి కార్మికులు.. ఇలా ఎన్నెన్నో సదుపాయాలను కల్పించారు. మిగతా కుంభమేళాలకు భిన్నంగా 144 ఏళ్ల తర్వాత జరగనున్న ఈ మహా కుంభమేళాకు ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఆధ్యాత్మికతతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మిళితం చేసి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం విశేషం.వేల సంఖ్యలో సీసీ కెమెరాలు, నీటి అడుగునుంచే పర్యవేక్షించే నిఘా కెమెరాలు, పడవలపైనుంచి నిఘా లాంటి ఎన్నెన్నో ఆధునిక సాంకేతికతో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర పోలీసులతో పాటుగా వేల సంఖ్యలో పారా మిలిటరీ బలగాల సేవలను ఉపయోగించుకోనున్నారు. అందుబాటులో ఉన్న అన్ని సేవలను ఉపయోగించుకోవడం ద్వారా భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి.కుంభమేళాకు ప్రత్యేక ఆకర్షణ లక్షల సంఖ్యలో తరలివచ్చే సాధువులేనని చెప్పవచ్చు. హిమాలయాల్లో ఉండే నాగసాధువులతో పాటు వివిధ అఖారాలనుంచి లక్షల సంఖ్యలో సాధువులు ఈ మహా కుంభమేళాకు తరలి రానున్నారు. నాగసాధువులను దర్శించుకొని వారి ఆశీర్వాదాలు తీసుకోవడానికి భక్తులు ఎగబడతారు. మరోవైపు ఇన్ని కోట్లమంది భక్తులకు ఆహార, వసతుల కోసం వివిధ మఠాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా తమ శక్తివంచన లేకుండా ఏర్పాట్లు చేశాయి.అవసరమైన సమాచారాన్ని అందించడానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటుగా వందల సంఖ్యలో సమాచార కేంద్రాలు సిద్ధం చేసింది. రోజుకు కోటిమంది భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూడడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఉత్సవాల ప్రారంభం సందర్భంగా యూపీ సీఎం యోగిఆదిత్యనాథ్ చెప్పడం గమనార్హం. ఇక తొలి రోజే కోటికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు చెప్తున్నారు.మకర సంక్రాంతినాడు తొలి రాజస్నానం మొదలు కాగా , మహా శివరాత్రినాటి రాజస్నానంతో మేళా ముగుస్తుంది. మహా కుంభం మొదటి రెండు రోజుల్లో 5.15 కోట్ల
మంది స్నానాలు చేయడం కూడా ఒక రికార్డేనట.
తొలిరోజు మహాకుంభంలో 1.65 కోట్ల మంది స్నానాలు చేయగా,
మకర సంక్రాంతి రోజున 3.50 కోట్ల మంది స్నానాలు చేశారట.
హింస జరగలేదు... కులం, మతం, పౌరసత్వం గురించి ఎవరినీ అడగలేదు...
ఎవరినీ కించపరచలేదు.. మరే ఇతర మతాన్ని కూడా చిన్నచూపు చూడలేదు.
ప్రపంచం నలుమూలల నుంచి ఎందరో ధనవంతులు,
స్వదేశీ, విదేశాల నుంచి అన్ని రకాల భక్తులు...
ఎంతో భక్తిపూర్వంగా వచ్చి.. తమ తమ భక్తి శ్రద్ధలను ఆచరించి
తరించి పరమానంద భరితులయ్యారో.
ఇన్ని కోట్ల మందికి ఆహారం, నీరు తదితరాల ఏర్పాటు ఉంది...
ప్రయాగ్‌రాజ్‌లో వసతి కూడా ఉంది... భక్తులకు ఇది పూర్తిగా ఉచితం...
ఇలాంటి ఉదాహరణ ప్రపంచంలో ఎక్కడా
మనకూ కనిపించదు...
ఈ ప్రయాగ్‌రాజ్ మహాకుంభం అతీంద్రియమైనది...
మరపురానిది... ఊహకందనిది....
ఇది కేవలం భారత్ లో మాత్రమే సాధ్యమవుతున్నది...
ఇంత చిన్న నగరంలో ఇందరు భక్తులు రాక పోకలు సాగించడమా?
ఇది కలయా నిజమా? అన్న మీమాంశను వదిలి
ప్రయాగ్ రాజ్ వెళ్లండి.. 144 ఏళ్ల తర్వాత జరుగుతోన్న మహాకుంభమేళాను
ఆస్వాదించి.. ఆ గంగామాయి ఆశీస్సులు పొందండి..
ముక్కోటి దేవతల ఆశీర్వచనాలు అందుకోండంటూ
పిలుస్తోంది ఉత్తర ప్రదేశ్!!!మహాకుంభమేళా సందర్భంగా దాదాపు 2 లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని అంచనా. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన ఆధ్యాత్మిక పండుగగా భావించే ఈ మహాకుంభమేళాలో స్నానమాచరిస్తే ఆత్మశుద్ధిని పొందడమే కాకుండా భగవంతుడికి చేరువవుతారన్నది హిందువుల బలమైన విశ్వాసం. అందుకే ఈ ఆధ్యాత్మిక జనసంద్రం.

ఎముకలు బలంగా ఉండాలంటే.. వీటిని తీసుకోవాలి!

వయసు మీద పడుతున్న కొద్దీ ఎముకలు సహజంగా బలహీనపడుతుంటాయి. దీంతో ఫ్రాక్చర్లు, ఆస్టియో పోరోసిస్, ఇతర సమస్యల బారిన పడే రిస్క్ పెరుగుతుంది. కానీ, వయసు పెరుగుతున్నా, వృద్ధాప్యంలోకి అడుగు పెట్టినా ఎముకలు దృఢంగా ఉండాలంటే అందుకు కొన్ని చర్యలు తీసుకోవాలి.

క్యాల్షియం

ఎముకలకు తగినంత క్యాల్షియం అందేలా చూసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం తగినంత ఉండే పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలు, పెరుగు, చీజ్, క్యాబేజీ, బ్రొక్కోలీ, నట్స్, సీడ్స్ తీసుకోవాలి. 50 ఏళ్లు దాటిన వారు రోజు మొత్తం మీద 1000 నుంచి 2000 మిల్లీ గ్రాముల క్యాల్షియం అందేలా చూసుకోవాలి. అది సాధ్యం కాకపోతే వైద్యుల సూచనతో క్యాల్షియం సప్లిమెంట్ తీసుకోవచ్చు.

విటమిన్ డీ

క్యాల్షియం మన ఎముకలకు సరిగ్గా పట్టాలంటే అందుకు విటమిన్ డీ లోటు ఉండకూడదు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో సూర్యరశ్మి పడేలా చూసుకుంటే మన శరీరంలో విటమిన్ డీ తయారవుతుంది. చేపలు, గుడ్డు పచ్చసొన, డైరీ ఉత్పత్తుల్లోనూ విటమిన్ డీ ఉంటుంది.

వ్యాయామాలు

రోజువారీగా శారీరక వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఎముకలు బలంగా ఉంటాయి. నడక, జాగింగ్, డ్యాన్స్, బరువులు ఎత్తడం వంటి వన్నీ ఎముకల సామర్థ్యాన్ని పెంచుతాయి. రన్నింగ్, బ్రిస్క్ వాక్ కూడా చేసుకోవచ్చు.

వీటికి దూరం

పొగతాగే అలవాటు, మద్యపాన సేవనం కూడా ఎముకల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగతాగడం ఎముకల సాంద్రతను తగ్గిస్తుంది. మన శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యాన్ని మద్యపానం దెబ్బతీస్తుంది.

పరీక్షలు

ఎముకల సాంద్రత ఏ మేరకు ఉందో చెప్పే బోన్ డెన్సిటీ టెస్టింగ్ చేయించుకోవాల్సి రావచ్చు. ఎక్స్ రే, స్కాన్ కూడా తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా నష్టం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవచ్చు.

ఈ అలవాట్లు ఉంటే.. మీకు కచ్చితంగా షుగర్ వస్తుంది

అధిక రక్తపోటుతో అధిక ముప్పు

పొగతాగడం, మద్యపానం అలవాట్లతోనూ నష్టమే

చురుకైన జీవనశైలితో సానుకూల ఫలితాలు

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. ఈ ఆధునికి యుగంలో మన ఆహారపు అలవాట్లు మనకు చాలా రోగాలను తెచ్చిపెడుతున్నాయి. అందులో ఎక్కువ మందికి డయాబెటిస్? సమస్య. చాలా మంది డయాబెటిస్ సమస్యతో బాధ పడుతున్నారు. అటువంటి వాళ్లు ఆహారం విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. ఎంత జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం అంత బాగుంటుంది. నిజంగా మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సులో ఆహారపు అలవాట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరి ఆహార అవసరాలు మరియు ప్రాధాన్యతలు భిన్నంగా ఉంటాయి ..మధుమేహం అదుపులో ఉండాలంటే పాటించవలసిన ఆహార నియమాలను ఇప్పుడు చూద్దాం. . .

అధిక చక్కెర ఎంత హాని తెలుసా

చక్కెర అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ప్రయోజనకరమైన ఆహారాల వినియోగం తగ్గిపోతుంది. ఇవన్నీ శరీరానికి అవసరమైన కీలకమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, ఇతర ముఖ్యమైన పోషకాలకు ముఖ్యమైన మూలాలు. అధిక చక్కెర వినియోగం టైప్ 2 మధుమేహం పెరుగుతుంది.

ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్లు

కార్బొహైడ్రేడ్లు శక్తిని ఇస్తాయి. వీటిని తక్కువ నీటితో జీర్ణం చేసుకోవచ్చు. తెల్ల రొట్టె, తెల్ల బియ్యం పాస్తా శుద్ధి చేసిన ధాన్యాలు సులభంగా జీర్ణమవుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి.

ఫైబర్ లేకపోవడం

ఫైబర్ లేకపోవడం వల్ల, శరీరంలో అనేక రకాల సమస్యలు పెరుగుతాయి. ఎందుకంటే ఫైబర్ తగినంత మొత్తంలో తీసుకోకపోతే, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలతో పాటు డయాబెటిక్ కూడా పెరుగుతుంది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు , చిక్కుడులో ఫైబర్ అధికంగా ఉంటుంది. డైటరీ ఫైబర్ లేని ఆహారం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థిరంగా ఉండదు, దీని వలన ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది . రక్తంలో చక్కెర స్థాయిలు ఫైబర్ ద్వారా బాగా నియంత్రించబడతాయి.

అనారోగ్య కొవ్వులు

కొవ్వు ఉన్న పదార్థాలు తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వృద్ధి చెందుతుంది. ప్రాసెస్ చేయబడిన , వేయించిన ఆహార పదార్థాలతో పాటు పాల ఉత్పత్తులలో అధిక కొవ్వు ఉంటుంది. వీటిని తీసుకోవం వల్ల ఊబకాయం పెరిగి.. ఇన్సులిన్ తగ్గుతుంది.

అతిగా తినడం

క్రమం తప్పకుండా అధికంగా తినడం వల్ల బరువు పెరుగుట మరియు ఊబకాయం ఏర్పడుతుంది., ఇది టైప్ 2 డయాబెటిస్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాలు.

భోజనం వేళలు పాటించకపోవడం

భోజన వేళలు కూడా పాటించాలి. ఆహారపు అలవాట్లు మారితే రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీస్తుంది.

మీరు ఆకలితో అలమటిస్తున్న సందర్భంలో మానసిక కల్లోలం మరియు చికాకు కలిగించే వైఖరి చాలా సాధారణం. మీ శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి తక్కువగా ఉండటం వల్ల, మీరు త్వరగా చికాకు పడతారు. మీరు దీన్ని అలవాటు చేసుకుంటే లక్షణాలు తీవ్రమవుతాయి. మీరు మరింత ఒత్తిడికి గురవుతారు మరియు నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు

ఫాస్ట్ ఫుడ్స్

ఫాస్ట్ ఫుడ్స్ తరచుగా తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు , ఇన్సులిన్ తగ్గిపోతుంది. దీని వలన మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది, వీటిలో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు, సోడియం అధికంగా ఉంటాయి.

గుండెకు ఇవి పెద్ద శత్రువులు!

కరోనరీ హార్ట్ డిసీజ్ అనేది గుండె పోటుకు ఎక్కువగా కారణమవుతుంది. నిజానికి గుండె జబ్బులకు కారణం అయ్యే వాటి నియంత్రణ మన చేతుల్లోనే ఉంటుంది. చాలా మంది దీనిపై శ్రద్ధ లేక గుండె జబ్బులు పెరిగిపోయేలా చేసుకుంటారు. ఎక్కువ మందిలో గుండె జబ్బులకు కారణమవుతున్న ఐదు రిస్క్ అంశాలను పరిశీలించినట్టయితే..

అధిక రక్తపోటు

గుండె జబ్బులకు అధిక రక్తపోటు అతిపెద్ద ముప్పు కాగలదు. హార్ట్ ఎటాక్ బాధితులకు చికిత్స చేసే వైద్యులు చెప్పేది ఇదే. ధమనుల ద్వారా రక్తం ప్రవహించే సమయంలో పడే ఒత్తిడే రక్తపోటు. అధిక రక్తపోటు ఉంటే అది గుండె పైనే కాదు, మూత్రపిండాలు, మెదడు, ఇతర అవయాలపైనా చూపుతుంది. వైద్యులు సూచించిన ఔషధాలు తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో పెట్టుకోవచ్చు.

ఆహారం

అనారోగ్యానికి దారితీసే ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక చక్కెరలు, సోడియం కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. ధమనుల గోడల్లో కొలెస్ట్రాల్ చేరిపోతుంది. రక్తనాళాల గోడలు కుచించుకుపోతాయి. దీంతో రక్త ప్రవాహం సాఫీగా సాగదు. ఫలితంగా హార్ట్ ఎటాక్ రిస్క్ పెరుగుతుంది.

మద్యపానం

రోజులో మూడు కంటే ఎక్కువ డ్రింక్ లు (ఆల్కహాల్/5 శాతం ఆల్కహాల్) తాగడం వల్ల కూడా హాని జరుగుతుంది. రక్తపోటు పెరుగుతుంది. దీనివల్ల గుండెపై ముప్పు పెరిగిపోతుంది. గుండె కండరాలపై ఒత్తిడి పడి గుండె జబ్బులకు కారణమవుతుంది.

చలనం లేని జీవనం

జీవనశైలి నిశ్చలంగా ఉండకూడదు. చురుగ్గా ఉండాలి. ఎలాంటి అనారోగ్యం లేకపోయినా సరే, శారీరక వ్యాయామం లోపించడం వల్ల గుండె జబ్బులకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్ సమస్యలు పలకరిస్తాయి.

పొగతాగడం

గుండెకు పొగతాడం కూడా ముప్పు తెచ్చి పెడుతుంది. సిగరెట్ లోని రసాయనాలు రక్తం మందమయ్యేలా చేస్తాయి. దీంతో క్లాట్స్ ఏర్పడతాయి. దీనివల్ల రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో గుండె జబ్బుల రిస్క్ పెరిగిపోతుంది.

అమ్మీత్ కౌర్ లుక్స్ మిమ్మల్ని ఫ్యాషన్‌తో ప్రేమలో పడేలా చేస్తాయి

మరో క్రేజీ సీక్వెల్ లో మృణాల్.. గోల్డెన్ ఛాన్స్..

తెలుగు సినిమాల్లో ఇటీవల క్రేజీ ఆఫర్స్ అందుకొని ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన మృణాల్ ఠాకూర్ ఇప్పుడు బాలీవుడ్‌లోనూ తన స్థాయిని పెంచుకుంటోంది. దుల్కర్ సల్మాన్ సరసన 'సీతారామం'లో నటించిన మృణాల్ సాలీడ్ సక్సెస్ సాధించిన తరువాత బాలీవుడ్ వైపు మరింత దృష్టి పెట్టింది. ఓ వైపు తెలుగులో చేస్తూనే నార్త్ లోను బిజీ అవ్వాలని అనుకుంది.తెలుగులో చివరగా ఫ్యామిలీ స్టార్ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. పరశురామ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా డిజాస్టర్ అయ్యింది. అనంతరం పాన్ ఇండియా మూవీ కల్కిలో ఒక స్పెషల్ పాత్రతో మెప్పించింది. ఇక మళ్ళీ కొంత కాలం అనంతరం కొన్ని కథలు విన్నప్పటికి పెద్దగా నచ్చలేదట. రీసెంట్ గా అడివి శేష్ తో డెకాయిట్ సినిమాకు ఓకే చెప్పింది.అలాగే ప్రస్తుతం ప్రభాస్ లైనప్ లో ఉన్న ఒక సినిమాలో ఛాన్స్ దక్కే అవకాశం ఉన్నట్లు రూమర్స్ వస్తున్నాయి కానీ ఇంకా సరైన క్లారిటీ రాలేదు. ఇక లేటెస్ట్ గా, మృణాల్ ఠాకూర్ మరో బిగ్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అజయ్ దేవగణ్ నటించిన బ్లాక్ బస్టర్ హిట్ 'సన్ ఆఫ్ సర్దార్'కి సీక్వెల్ రూపొందనుంది, ఇందులో మృణాల్ ప్రధాన పాత్రలో నటించనుందట.2012లో విడుదలైన 'సన్ ఆఫ్ సర్దార్' తెలుగులో సూపర్ హిట్ అయిన 'మర్యాద రామన్న'కు రీమేక్‌గా తెరకెక్కింది. అజయ్ దేవగణ్ నటనతో ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ రూపొందించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. అజయ్ దేవగణ్ తన గత పాత్రను తిరిగి చేస్తుండగా, ఈ సీక్వెల్‌లో కథలో కొత్త పంథా, కొత్త పాత్రలను చేరుస్తున్నారు. ఫస్ట్ పార్ట్ లో నటించిన సోనాక్షి సిన్హాను కాదని ఈసారి మృణాల్ ఠాకూర్ ని ఫైనల్ చేసే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం.లిస్టులోకి మృణాల్ పేరు రాగానే సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. మృణాల్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి తన నటనతో ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తోంది. 'సూపర్ 30,' 'జెర్సీ' వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందిన మృణాల్, ఇప్పుడు అజయ్ దేవగణ్‌తో కలిసి నటించడం తన కెరీర్‌కి పెద్ద టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందని చెప్పవచ్చు. తన ప్రతి పాత్రలో కొత్తదనాన్ని చూపిస్తూ, బాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటోంది మృణాల్.సీక్వెల్ కథను మరింత కామెడీ ట్విస్ట్ లతో మిక్స్ చేయనున్న మేకర్స్ త్వరలోనే కీలక అప్డేట్ ఇవ్వనున్నారు. గత సినిమాను మించి ఈసారి కథలో కొత్త మలుపులు, వినోదం, కుటుంబ అనుబంధాలు పుష్కలంగా ఉంటాయని సమాచారం. చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఈ చిత్రం 2025 జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మరి ఈ సీక్వెల్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులను అందుకుంటుందో చూడాలి.

సమంత ఇంకా దూరం దూరం..!

సౌత్ స్టార్ హీరోయిన్స్ లో ఒకరైన సమంత ఇప్పుడు ఆ సౌత్ ఇండస్ట్రీకి దూరమై పూర్తిగా బాలీవుడ్ లోనే సినిమాలు చేయాలని భావిస్తుందని తెలుస్తుంది. తెలుగు, తమిళ్ లో స్టార్ డం కొనసాగించిన సమంత ఇక మీదట తన కెరీర్ అంతా కూడా బాలీవుడ్ లోనే అని అనేస్తుందట. సౌత్ లో ఇక సినిమాలు చేయడం కష్టమే అని అన్నట్టు చెబుతుంది. దీనికి కారణం సౌత్ లో చేస్తే సినిమాలు చేయాలి లేదంటే లేదు. కానీ బాలీవుడ్ లో అయితే సినిమాలే కాదు వెబ్ సీరీస్ లతో కూడా అలరించే ఛాన్స్ ఉంటుంది.
సమంత చేసిన రెండు బాలీవుడ్ సీరీస్ లు కూడా గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. రాజ్ అండ్ డీకేతో చేతులు కలిపి సమంత చేసిన మొదటి వెబ్ సీరీస్ ఫ్యామిలీ మ్యాన్ 2 సూపర్ సక్సెస్ కాగా కొద్దిపాటి గ్యాప్ తర్వాత సమంత చేసిన సిటాడెల్ హనీ బన్నీ కూడా సూపర్ హిట్ అయ్యింది. బాలీవుడ్లో సక్సెస్ అంటే అది సినిమాల వల్లే కాదు వెబ్ సీరీస్ లతో కూడా పొందే ఛాన్స్ ఉందని కనిపెట్టిన సమంత ఇక మీదట అక్కడే వరుస వెబ్ సీరీస్ లను చేయాలని ఫిక్స్ అయ్యింది.ఈ క్రమంలో తెలుగు నుంచి ఆఫర్లు వచ్చినా కూడా చేయడానికి ఆమె సుముఖంగా లేదని తెలుస్తుంది. సమంత ని ఆమె సౌత్ ఫ్యాన్స్ ఎంతో మిస్ అవుతున్నా కూడా తనకు నచ్చే కథ దొరికే వరకు ఇక్కడ సినిమాలు చేయడం కష్టమని తెలుస్తుంది. ఒకవేళ బాలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లతో బిజీ అయితే మాత్రం తెలుగు, తమిళ పరిశ్రమల నుంచి ఆఫర్లు వచ్చినా కూడా చేయడం కష్టమవుతుంది.
సమంత నిర్మాతగా మా ఇంటి బంగారం సినిమా అనౌన్స్ చేసింది. ఐతే అది ప్రకటించి ఏడాది పైన అవుతున్నా కూడా ఆ సినిమా గురించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. అందుకే సమంత సౌత్ సినిమాలకు దూరం దూరంగా బాలీవుడ్ కి దగ్గర దగ్గరగా ఉందనిపిస్తుంది. ఈమధ్య అమ్మడు ఎక్కువగా ముంబైలోనే స్పెండ్ చేస్తుంది. చూస్తుంటే అటు ఇటు తిరిగలేక పూర్తిగా ముంబై షిఫ్ట్ అయిపోయినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదని చెప్పొచ్చు. ఐతే అలా చేస్తే మాత్రం సమంత సౌత్ ఫ్యాన్స్ చాలా హర్ట్ అవుతారు.

ఇన్‌స్టాగ్రామ్ మూమెంట్స్‌ను పెంచుతున్న భాగ్యశ్రీ బోర్స్ ఉష్ణోగ్రత